PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 06-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :34 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# కోళ్లు.. గొర్రెల వివరాలు అడగవద్దని చెప్పా.. కులగణనపై డీకే

కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో.. అధికారులు సర్వేను మరింత వేగవంతం చేశారు.

- గడువు సమీకరణ: కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి మరో మూడు రోజులే (అక్టోబర్ 7 నాటికి) మిగిలి ఉండటంతో అధికారులు సర్వేను వేగవంతం చేశారు.
- ఉపముఖ్యమంత్రి సూచనలు: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సర్వేకు వెళ్లే అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు.
- వ్యక్తిగత ప్రశ్నలపై నిషేధం: ప్రజలను వారికున్న కోళ్లు, గొర్రెలు, మేకలు, బంగారం వంటి వ్యక్తిగత వివరాలు, ఇతర పంచుకోలేని ప్రశ్నలు అడగవద్దని డీకే శివకుమార్ సూచించారు.
- సర్వే స్వభావం: సర్వే చేస్తున్న అధికారులు స్వతంత్ర కమిషన్‌కు చెందినవారని ఆయన పేర్కొన్నారు.
- 2015లో జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన జరిగింది.
- ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తి నివేదిక తయారుచేసి గత ఏడాది ప్రభుత్వానికి సమర్పించారు.
- నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కులగణనను చేపట్టింది.
- ప్రస్తుత సర్వే గడువు: ప్రస్తుత సర్వే సెప్టెంబరు 22న ప్రారంభమై, అక్టోబర్ 7న ముగియనుంది.



## వాణిజ్య నౌక 'శివాలిక్'.. తొలిసారి విశాఖ పోర్ట్‌కు రాక




## నార్సింగిలో బీఎండబ్ల్యూ కారు బీభత్సం.. గాల్లోకి ఎగిరి పడిన మహిళ



## 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో రేపు విచారణ.. సిద్ధమైన ప్రభుత్వం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో రేపు(సోమవారం) విచారణ జరగనుంది. సుప్రీంకోర్టులో తమ వాదనలు బలంగా వినిపించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం తరపున సింగ్వి, దవే వాదనలు వినిపించనున్నారు. ఇద్దరు న్యాయవాదులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇప్పటికే మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఢిల్లీ ప్రయాణం అయ్యారు.కాగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత బిల్లును గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఇలాంటి సమయంలో తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు.



## బస్సు ఛార్జీలు పెంచితే బడుగుజీవులు ఎలా బతకాలి?

హైదరాబాద్: జంట నగరాల్లో బస్సు ఛార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. సిటీ బస్సు ఛార్జీలను ఏకంగా రూ.10 పెంచారని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారన్నారు. ఛార్జీల పెంపుతో ప్రతి ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు.



## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి

హైదరాబాద్: కారు అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.2లక్షలు పోగొట్టుకున్నాడు.



## ముగిసిన దసరా సెలవులు.. విజయవాడ-హైదరాబాద్ హైవేపై వాహనాల రద్దీ



## హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం



## కాకా వెంకటస్వామి మాట ఇస్తే తప్పరు: ఎంపీ గడ్డం వంశీకృష్ణ



కాకా వెంకటస్వామి స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ఆదివారం (అక్టోబర్ 05) హైదరాబాద్ రవీంద్ర భారతీలో ఏర్పాటు చేసిన కాకా 96వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన..

## జీఎస్టీ పెంచింది మీరే.. తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నదీ మీరే: హరీశ్‌రావు

హైదరాబాద్: మోసగించడం, దోచుకోవడంలో కాంగ్రెస్, భాజపా దొందూ దొందేనని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒక పార్టీది మోస చరిత్ర, మరో పార్టీది ద్రోహ చరిత్ర అన్నారు. చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు అని విమర్శించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండల భాజపా నేతలు హరీశ్‌రావు సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో సంగారెడ్డి జడ్పీ స్థానం తమ పార్టీదే అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గులాబీ జెండా ఎగురుతుందని చెప్పారు.





## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి



హైదరాబాద్: కారు అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.2లక్షలు పోగొట్టుకున్నాడు. సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

## నా రాజీనామా ప్రచారం అవాస్తవం: దానం నాగేందర్



హైదరాబాద్: ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. "నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదు. నేనంటే గిట్టనివాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

# ముస్తాబాద్ లో వర్షాన్ని సైతం లెక్కజేయకుండా ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ నిర్వహణ



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ముస్తాబాద్ లో పథ సంచలన్ నిర్వహించారు.ఇందులో ఎల్లారెడ్డిపేట ఖండ అనగా ఎల్లారెడ్డిపేట,గంభీరావుపేట, వీర్నపల్లీ,ముస్తాబాద్ మండలాలకు సంబంధించిన స్వయంసేవకులు పాల్గొనడం జరిగింది.ఇట్టి పథ సంచలన్ లో 4 మండలాల నుండి 190 మంది స్వయంసేవకులు పాల్గొని, ముస్తాబాద్ లోని పుర వీధుల గుండా , మెయిన్ రోడ్ మార్గంలో సంచలన్ సాగింది. ఈ సంచలన్ లో జిల్లా సంఘ చాలకులు నిరంజనాచారి జిల్లా సహ కార్యవాహ పద్మా రెడ్డి , ఖండ కార్యవాహ జిల్లెళ్ల కరుణాకర్ మరియు స్వయంసేవకులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో సతీష్ ని పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగన్న



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**
ఈరోజు వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన నాంపల్లి సతీష్ అనే వ్యక్తి జీవనోపాధి కోసం ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు ఆటో రవాణా సరిగ జరగక, అప్పుల బాధ ఎక్కువ అవడంతో గడ్డి మందు తాగడం జరిగింది వారిని వెంటనే అశ్విని హాస్పిటల్ లో చికిత్స కోసం తరలించడం జరిగింది చికిత్స పొందుతున్న సతీష్ ని బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి ఎల్లారెడ్డిపేట ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఎడ్ల సాగర్ తిప్పవరం భాస్కర్ మడుపు తిరుపతి సామల్ల దేవరాజు బైరీ భాస్కర్ తదితరులు ఉన్నారు ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వారు కోరారు.

# సైకిల్ కోసం బ్యాంకుకు వెళ్లిన చిన్నారులు

**- బంగారు తాకట్టు పెడతామని హామీ.**

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 5**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు సైకిల్ కొనేందుకు డబ్బు కావాలని స్థానిక కెనరా బ్యాంకుకు వెళ్లి లోన్ అడగడం బ్యాంకు కస్టమర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. గ్రామానికి చెందిన చిన్నారులు దేవాన్ష్,రహస్యలు తమ తల్లి సునీతతో కలిసి బ్యాంకుకు వెళ్లారు.బ్యాంకులో డబ్బులు ఇస్తారట అని తెలుసుకుని నేరుగా బ్యాంకు మేనేజర్ వద్దకు వెళ్లి మాకు సైకిల్ కొనేందుకు డబ్బులు కావాలి అని అడిగారు. అప్పుడే ఆశ్చర్యానికి గురైన మేనేజర్,బ్యాంకులో ఏదైనా తాకట్టు పెట్టాలి మీ దగ్గర ఏముంది అని ప్రశ్నించాడు.దానికి చిన్నారులు”మా దగ్గర భూమి ఉంది. బంగారం కూడా ఉంది అని అమాయకంగా సమాధానం ఇవ్వడంతో మేనేజర్ నవ్వుతో పాటు ఆనందానికి గురయ్యాడు. వారి అమాయకపు సమాధానం విన్న సిబ్బంది,అక్కడ ఉన్న కస్టమర్లు నవ్వులు పూయించగా.. చిన్నారులను ప్రేమగా పలకరించి ఇంటికి పంపించారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ ఎం. హరిత**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి.**



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేదం

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న ఇట్టి కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ హరి .మండలం లోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్వాల్ జిల్లాలో ప్రేమ పేరుతో కానిస్టేబుల్ మోసం

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 5**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



ప్రియుడి మోసాన్ని తట్టుకోలేక యువతి బలవన్మరణం రెండు నెలల క్రితమే యువకుడిపై చీటింగ్ కేసు ఇటీవలే జైలు నుంచి విడుదలైన యువకుడు అప్పటి నుంచి ప్రియుడి ఇంటి ముందే యువతి నిరసన ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో..మనస్తాపానికి గురై ప్రాణాలు తీసుకున్న యువతి ప్రియుడే చంపాడని యువతి కుటుంబ సభ్యుల ఆరోపణ నాలుగేళ్లుగా యువకుడితో ప్రియాంక ప్రేమాయణం.

# బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత సమావేశం

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 5 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి అదేశాల మేరకు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జనగాం జిల్లా BRS పార్టీ ఆఫీస్ యశ్వంతపూర్లో విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజి mpp, మాజి వైస్ mpp,e MPTC లు,మాజి సర్పంచ్ లు,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,మాజి ఉప సర్పంచ్ లు,కార్యకర్తలు,మండల సీనియర్ నాయకులు,సింగిల్ విండో డైరెక్టర్లు,పార్టీ అనుబంధ సంఘాలు, వివిధ గ్రామాల సోషల్ మీడియా ఇంచార్జీలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల రైతు బిడ్డ డీఎస్పీగా ఎంపిక

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**



సిరిసిల్ల: రైతు బిడ్డ డీఎస్పీగా ఎంపిక కందికట్కూర్ గ్రామానికి చెందిన బత్తుల శివ కుమార్, ఒక సాధారణ రైతు కుటుంబానికి చెందినవాడు, గ్రూప్-1 పరీక్షల్లో 54వ ర్యాంకు సాధించి డీఎస్పీగా ఎంపికయ్యాడు. అతని తండ్రి రవీందర్ రైతు, తల్లి కరుణ గృహిణి. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న శివ కుమార్, వ్యవసాయ నేపథ్యం నుండి వచ్చి ఈ ఘనత సాధించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు వాతావరణ కేంద్రం హెచ్చరిక

**మేకార్తి దినపత్రిక**



తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు: వాతావరణ కేంద్రం హెచ్చరిక
తెలంగాణలో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# రుద్రంగి మండల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**మేకార్తి దినపత్రిక** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండలం కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహాల పై పలు సూచనలను చేశారు..



# ఈ నెల16న శ్రీశైలానికి మోదీ రాక కీలక ప్రతిపాదనలు

**ప్రధాని మోదీ ఈ నెల 16న శ్రీశైల మల్లన్న క్షేత్రాన్ని దర్శించుకోనున్న విషయం తెలిసిందే.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**
ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి అధికారులు కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం. వాటికి రూ.1,600 కోట్ల మేర ఆర్థిక సాయం చేయాలని సీఎం, డే సీఎం సమక్షంలో ప్రధానికి విన్నవించే ఆస్కారం ఉంది.ప్రతిపాదనల్లో శ్రీశైల క్షేత్ర కారిడార్, నూ క్యూ కాంప్లెక్స్, మండపాల నిర్మాణం తదితరాలు ఉన్నట్లు తెలుస్తోంది..

# పార్టీగా ప్రకటించకుండా జాగృతి నియామకాలతో లాభమేంటి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేయడంతో కవిత పూర్తి స్థాయి జాగృతి నేతగా మారిపోయారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించినా ఆమోదించకపోయినా ఆ పదవి లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు జాగృతిని బలోపేతం చేసుకునేందుకు కార్యవర్గాన్ని నియమిస్తున్నారు. జిల్లాల వారీగా క్యాడర్ నురెడీచేసుకుంటున్నారు. అయితే ఇప్పటి వరకూ ఆమె జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించలేదు.జాగృతిలో పదవులన్నింటినీ మైనార్టీలు, గిరిజనులకే కేటాయిస్తున్నారు. ప్రధాన పదవుల్లో వారినే నియమిస్తున్నారు. ఇంత కాలం వారికి ఏ పార్టీలోనూ రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదని అంటున్నారు. అందుకే తాను ప్రాధాన్యం ఇస్తున్నానంటున్నారు. ఇక బీసీల ఎలాగూ ఉద్యమం చేస్తున్నారు. అదే విషయాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాను కూడా కాస్త బలంగానే నిర్వహిస్తున్నారు.ఇదంతా చేస్తున్న కవిత జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటించడం మాత్రం మర్చిపోయారు. ముందుగా పార్టీ నిర్మాణాన్ని ప్రారంభించి ఆ తర్వాత పార్టీ ప్రకటన చేయాలని ప్లాన్ చేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆమె సొంత పార్టీ పెట్టుకోవడం, రాజకీయాల్లో క

# బీసీ రిజర్వేషన్లపై రేపే సుప్రీంకోర్టులో విచారణ.. సీఎంతో మంత్రులు కీలక భేటీ

బీసీ రిజర్వేషన్లపై రేపే సుప్రీంకోర్టులో విచారణ..
సీఎంతో మంత్రులు కీలక భేటీ




**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**
తెలంగాణ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ పిటిషన్ రేపు సుప్రీంకోర్టులో విచారణకు రాబోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి భేటీ అయ్యారు.

# ఆమె గుజరాత్ రాష్ట్ర MLA. ఆయన ఈ దేశ వన్డే జట్టు క్రికెట్ క్రీడా కారుడు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



చాల మంది వనితలు భర్త క్రికెట్ ఆడుతుంటే పిచ్చి పిచ్చి బట్టలు వేసుకుని స్టేడియంలో కూర్చుంటారు.కానీ రవీంద్ర జడేజా సతీమణి ఈ దేశ సంస్కృతి సంప్రదాయాలను ఎక్కడ కూడ పక్కన పెట్టకుండ, సనాథన ధర్మ కట్టు బొట్టును ప్రపంచ దేశాలు చూస్తుండగ ఠీవిగా ప్రదర్శిస్తుండేది నా సందేశం ... మీరు వెస్టర్న్ వాళ్ళ బట్టలు వేసుకున్నంత మాత్రాన, వాళ్ళ భాషను మాట్లాడినంత మాత్రాన, మన కట్టు బొట్టును భాషను పక్కన పెట్టినంత మాత్రాన, మీరు ఫారినర్స్ ఐపోరు...పైగా విదేశీయులు మన దేశీయులను థర్డ్ గ్రేడ్ ప్రజల మాదిరి పౌర జ్ఞానం లేని వారుగ చూస్తుంటారు..కాబట్టి సొంత సంప్రదాయాలను గౌరవిస్తేనే మనకు గౌరవం అన్న దాన్ని గుర్తుంచుకోండి.. స్త్రీలకు నిండు వస్త్రధారణ, గౌరవాన్ని, మర్యాదని ఇస్తుంది . ఎవరు తప్పుగా అర్థం చేసుకోకండి, ఎవర్ని కించపరచడానికి కాదు అందరూ గౌరవంగా ఉండాలి, మన కట్టుబొట్టు మన శీలమే మనకు ముఖ్యం.

# దేవి మహిపాల్ పై దాడిచేసిన వారిపై హత్యయత్నం, అట్రాసిటి కేసు నమోదు చేయాలి.

**– రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సిపి కి అదేశం.**

మేకార్తి దినపత్రిక
దేవి మహిపాల్ పై దాడిచేసి చంపే ప్రయత్నం చేసిన వారిపై హత్యయత్నం మరియు అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆదివారం గజ్వేల్ ప్రభుత్వ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న మహిపాల్ ను రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించి పోలీస్ అధికారులను అదేశించారు. ఈ సందర్బంగా ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ దసరా నాడు దేవి మహిపాల్ మాల సామాజికవర్గాకికి చెందిన వ్యక్తి తనకు ఉన్న గొర్లను మోపుతుండగా పక్క భూమిగల వ్యక్తులు ముదిరాజ్ కులానికి చెందిన బచ్చలి ఎల్లయ్య,బచ్చలి మల్లయ్య,బచ్చలి మహేశ్ లు వచ్చి అకారణంగా దాడిచేస్తే ఒకేఒక దెబ్బకు గొర్రె పుర్రెపలిగి ప్రాణం పోయింది.అదే దెబ్బ దేవి మహిపాల్ మిదా పడితే గొర్రెలాగా మహిపాల్ పరిస్థితుండేది.గొర్రెను చంపిన తర్వాత మహిపాల్ ను అందుకొని కులం పేరుతో తిట్టుకుంటూ విపరీతంగా కొట్టి ప్రాణం తీసే ప్రయత్నం చేసారని బాధితులు చెప్పిన మాటల ద్వారా తెలిసిందన్నారు. నిందుతులపై హత్యయత్నంతో పాటు అట్రాసిటి కేసు నమోదు చేయాలని పోలిస్ శాఖ వారిని అదేశించారు.భూమి విషయంలో ఇరువురి మద్య తగదాలుంటే ఎంజాయ్ మెంట్ సర్వే ద్వారా పరిష్కరాన్ని పొందవచ్చాన్నారు.భూ సమస్య పరిష్కారానికి చట్టాలు ఉన్నాయి, న్యాయ స్థానాలు ఉన్నాయి. వాటిని అశ్రయుంచి



న్యాయం పొందాలి కాని బౌతిక దాడులు పరిష్కారం కాదని హితువు పలికారు. ప్రభత్వ హస్పటల్ లో వైద్యుల పనితీరు బాగాలేదని వెంటనే డి ఎమ్ హెచ్ ఓ సందర్శించి సమయపాలన పాటించని,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపైనా చర్యలు తీసుకొని రొగులకు వైద్యులు అందుబాటులో ఉండేవిదంగా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ దళిత ఉపాద్యాయ సంఘం నాయకులు సత్యనారయణ , అంబేడ్కర్ అవార్డు గ్రహితలు పొన్నాల కుమార్,తుమ్మ శ్రీనువాస్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

**– సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్**

మేకార్తి దినపత్రిక
చేర్యాల మండలం లోని శభాష్ గూడెం,నుండి జనగామ జిల్లా సాల్వాపూర్ వరకు సుమారు (నాలుగు కిలోమీటర్ల) పొడవు మరియు,గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం వట్టిపల్లి నుండీ సాల్వాపుర్ వరకు దాదాపు 3 కిలోమీటర్ల పొడవున 2 సంవత్సరాలుగా సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న బిటి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పార్టీ సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ డిమాండ్ చేశారు ఆదివారం రోజున విలేకరుల తో మాట్లాడుతూ,గత రెండు సంవత్సరాల క్రితం మొదలు



పెట్టిన బిటి రోడ్డు పనులు కంకర పరిచి మధ్యలోనే వదివేయడంలో ప్రజలు, వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని, రోడ్డు పనులు వెంటనే పూర్తీ చేయాలని గతంలో సిపిఎం పార్టీ ఆద్వర్యంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు, బీటీ రోడ్డు పనులను మధ్యలోనే వదిలేసి,ప్రజల, వాహన దారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సంబంధిత కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని,మరియు అతని లైసెన్సు ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైన సంబధిత శాఖ అధికారులు స్పందించి అటు వట్టిపల్లి నుండి, సాల్వాపూర్ వరకు, శబాష్ గూడెం నుండి సాల్వాపూర్ వరకు అసంపూర్తిగా ఉన్న బిటి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అయన డిమాండు చేశారు.

# ఘనంగా దుర్గాదేవి నిమజ్జన వేడుకలు..

**– పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**

మేకార్తి దినపత్రిక
శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, ఆదర్శ్ నగర్, లింగంపల్లి, బాపునగర్ మరియు చందానగర్ లో శరన్నవరాత్రుల సందర్భంగా 11 రోజుల పాటు పూజాలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండప నిర్వాహకులు దుర్గామాత విగ్రహాన్ని అద్భుతంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. బాజా భజంత్రీల నడుమ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగింది. మహిళలు, యువతులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగనంపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డీజే సౌండ్ కి స్టెప్పులు వేసి యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఎస్ ఎల్ వి డి సి ప్రేసిడెంట్ గడ్డం రవి యాదవ్, ప్రవీణ్, నరేందర్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్, కృష్ణ, ప్రసాద్, సత్యనారాయణ, ప్రణయ్, లింగంపల్లి భగత్ సింగ్ యూత్ ఆయా మండప ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలపై కూటమి నేతల అసహనం



మేకార్తి దినపత్రిక
మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలపై కూటమి నేతల అసహనం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న వరుస దొంగతనాలపై పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా మండల ప్రధాన కేంద్రంలో గ్రామలైన రాజుపేట గ్రామం, సుందరయ్య నగర్ ములకలపల్లి హెడ్ క్వార్టర్ ఎస్బిఐ లో జరిగిన దొంగతనాలు ప్రజలను విష్మయానికి గురిచేసాయి. మండలంలో వరస దొంగతనానికి పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలి. మండల వ్యాప్తంగా నిఘ పెట్టాలి, ప్రధాన కూడళ్ళు, జనావాసాలు,వ్యాపార సముదాయాల్లో ప్రజల సహకారంతో పోలీసు వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాలు క్రితం ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పనిచేయక పోవడంతో నేరస్తులు దొంగతనాలు పాల్పడుతున్నారని, పోలీసు వారు నిఘా పర్యవేక్షణ లోపం ఏర్పడటం వల్ల నేరస్తులకు అనువుగా మారి వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. కాబట్టి దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకుని, ప్రజల ఆస్తులపైభద్రత, ప్రజలకు రక్షణ కల్పించాలని కూటమినేతలు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేల్ల చెన్నయ్య,భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్, జనసేన పార్టీ అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్,జనసేన జిల్లా కార్య వర్గం సభ్యులు గరికే రాంబాబు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ

**– బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు,మాజీ ఎంపీపీ సున్నం లలిత**

మేకార్తి దినపత్రిక



అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామంలో బొమ్మకంటి అంజి పద్మ దంపతుల ప్రధమ పుత్రిక ఆరాధ్య పుష్పలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ మరియు బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు శ్రీమతి సున్నం లలిత. అనంతరం అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ చిరు విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్లా రాంబాబు,టీచర్ జర నాగరాజు,సింగరేణి అధికారి నున్న జగదీష్,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారి పరస నాగేశ్వరావు, సుజాత,కండక్టర్ ఆదిలక్ష్మి,స్థానిక వర్తకులు గుప్తా,నారాయణరావు, చెన్నారావు,మట్టా మణెమ్మ పాల్గొన్నారు.

# బ్యాంక్ పథకాలు ప్రజలకు మేలు

**– ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర బాబు**

మేకార్తి దినపత్రిక



ప్రజలకు మేలు చేసే అనేక పథకాలను ఎస్బిఐ బ్యాంకు అందజేస్తుందని పూసుగూడెం ఎస్బిఐ బ్రాంచి మేనేజర్ బి.నాగేంద్ర బాబు తెలిపారు. శనివారం శాఖలో కస్టమర్ కుంజా ముత్యాలు మరణానంతరం నామినీగా ఉన్న ఆయన భార్య కుంజా వెంకటమ్మకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద మంజూరైన రూ.2,00,000/- బీమా క్లెయింను అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న (పిఎంజెజెబివై),పీఎం ఎస్బివై (ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన), ఏపీవై (అటల్ పెన్షన్ యోజన)తో పాటు మా ఎస్బిఐ శాఖ అందిస్తున్న రుణ సౌకర్యాలు, చిన్న పొదుపు పథకాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండడమే గాక ఎంతగానో మేలు చేస్తాయన్నారు. ప్రతి కుటుంబం ఈ పథకాలలో చేరి తమ భవిష్యత్తును భద్రపరచుకోవాలని బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర బాబు సూచించారు.

# ఎంపీటీసీ,జడ్పిటిసి అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

మేకార్తి దినపత్రిక



అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల నుండి ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధించి పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు గండుగులపల్లిలో ఆదివారం రోజున ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,టీపీసీసీ జనరల్ సెక్రటరీ ధర్మారావు,ములకలపల్లి మాజీ జడ్పిటిసి బత్తుల అంజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమక్షంలో నాయకులు కార్యకర్తల నుండి పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘ ప్రతినిధులు,సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతు సదస్సులో పాల్గొన్న : మాజీ ఎమ్మెల్యే తాటి

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో తెలంగాణ ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ రైతు సదస్సులో పాల్గొన్న బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైగర్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పట్టా పాస్ పుస్తకాలు లేక అనేకమంది రైతులు పామాయిల్ పంటను సాగు చేయలేకపోతున్నారు. కనుక సన్న చిన్నకారు రైతులకు పట్టా పాస్ పుస్తకాలు లేకుండా మొక్కల అందించే విధంగా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుని తాటి వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, కూనంనేని సాంబశివరావు, ఆయిల్ పేడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మద్దినేని వెంకట్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జున రావు, వినాయకపురం మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, కన్నమ్మ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి కి విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ కిరణ్..

మేకార్తి దినపత్రిక

దసరా పండుగ సందర్భంగా, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , తమ టీం సభ్యులతో కలిసి, తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, చేపల పెంపకం, క్రీడలు, యువజన సేవల శాఖామంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మంత్రిని శాలువాతో సత్కరించి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రగతి, సామాజిక సంక్షేమం, ప్రజల అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని ఇద్దరు వైపులా ఉద్దేశ్యాన్ని వ్యక్తం చేశారు.



## అమ్మవారు నిమజ్జనం మహెూత్సవ కార్యక్రమానికి

- హాజరైన కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా




మేకార్తి దినపత్రిక

కె పి హెచ్ బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో శివదళ్ యువసేన వారు దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారు శరనావరాత్రులు పూర్తి చేసుకొని నిమజ్జనం మహెూత్సవ కార్యక్రమానికి పూజా చేసి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లోని ప్రజలందరికీ అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, విశ్వనాథ్,ఏ వి కె కృష్ణ,వినయ్ ,శివ, అనిల్, బాలు. తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్..

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు...





మేకార్తి దినపత్రిక

రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తల్లి లక్ష్మి మృతి చెందగా ఆదివారం మనోహరాబాద్ లో నిర్వహించిన దశదిన కర్మ లో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు పాల్గొని మహిపాల్ రెడ్డి కి సంఘీభావం తెలిపారు.వారితో పాటు ఉమ్మడి తూప్రాన్ పాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ,మాజీ సర్పంచ్ లు నత్తి మల్లేష్, ఎంపీటీసీ లు నాయకులు వెంకట్ రెడ్డి,చంద్రశేఖర్,వెంకట్ గౌడ్, జావీద్, దర్మేందర్, రాహుల్ రెడ్డి,ఆనంద్,రేణుకుమార్, తదితరులు పాల్గొన్నారు..

# ఆదివాసి మహిళపై అత్యాచారానికి ప్రయత్నం

మేకార్తి దినపత్రిక

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీలోని సోయంగంగుల గూడెంలో ఈనెల 03వ తారీకు శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి ఆదివాసి మహిళపై అర్ధరాత్రి ఒంటరిగా ఉన్న సమయం చూసి అత్యాచారానికి ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ కేటీపీఎస్ ఉద్యోగిపై 04 వ తారీఖు శనివారం రోజున బాధితురాలుతో పాటు ఆ గ్రామ మహిళలందరూ కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయితీ సోయం గంగుల గూడెంలో గ్రామస్తులు నిద్రిస్తున్న సమయంలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి అర్ధరాత్రి 12 గంటల సమయంలో TS 28 H 6893 నెంబర్ గల స్కూటీ వేసుకుని వచ్చి ఒక మహిళ ఇంట్లో దూరి అత్యాచారం చేయబోయాడు. ఇంతలో ఆ మహిళ కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల ఇండ్లలోని వారు ఇర్పా తులసమ్మ, మొండి లక్ష్మి,తానం లక్ష్మి కీసరి సునీత కొంతమంది మగవారు అక్కడికి చేరుకున్నారు. అందరూ చుట్టు ముట్టంతోనే TS 28 H 6893 నెంబర్ గల స్కూటీను అక్కడే వదిలేసి పారిపోయాడని బాధితురాలు,చుట్టు ప్రక్కల వారు తెలిపారు.



# సాయి సంజీవ్ నగర్ నూతన కమిటీకి ఎన్నిక

- ఐదవ సారి అధ్యక్షుడు గా ఎన్. విజయ్

మేకార్తి దినపత్రిక

నాగారం మున్సిపల్ పరిధి సాయి సంజీవ్ నగర్ కాలనీలోని నూతన కమిటీ ఎన్నికలను కాలనీ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తన మిత్రుడు ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్. విజయ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ వార్డ్ మెంబర్ చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ హాజరై ఆనందం వ్యక్తం చేశారు.అలాగే ప్రధాన





కార్యదర్శిగా కె. ధనుంజయ, ట్రెజరర్ లక్ష్మీ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పి. రమేష్, కె. రవిచంద్ర, ఆర్గనైజింగ్ సభ్యులుగా చందన్ కుమార్, పి. హరి, బి.అజయ్, ప్రశాంత్ రెడ్డి,జాయింట్ ట్రెజరర్ గా కిషోర్ బాబు, చందన్,జాయింట్ కార్యదర్శులు గా వి.తిరుమల్లేశ్, శివ ప్రసాద్,సాంస్కృతిక కార్యదర్శులుగా బి. రఘు, పి. కార్తిక్, స్పోక్స్ పర్సన్ గా కె. సత్యదేవ్,విమెన్స్ విం?గ్ విభాగంలో సభ్యులుగా మౌనిక, సీమా కుమారి, దివ్య తేజశ్వి, స్వర్ణ రెడ్డి,సలహాదారులుగా బి.శ్రీనివాస్ రావు, జి.నారాయణ, బి.సుధాకర్,గౌరవ అతిథి శ్యామ్ తివారిగా ఎన్నిక కావడం పట్ల ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హరిబాబు, అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు రాహుల్ రెడ్డి పాల్గొని నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానిస్తూ, అభినందించడం జరిగింది.

## శ్రీరామ్ నగర్ లో ఘనంగా దుర్గామాత నిమజ్జనం వేడుకలు..



మేకార్తి దినపత్రిక

కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ, బ్లాక్ లో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా దుర్గా అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలు జరుపుతున్నామని ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని, మహిళ సంఘాలు ఒకే కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని. దుర్గా మాత నిమజ్జనం సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.ఈ లాంటి ధార్మిక కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని . ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాయాసింగ్, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, చంద్రకళ , దేవిక, వరాలు, భాగ్య, కుమారి, మునావతి, పద్మ కాలనీ వారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీ చే పార్క్ క్లినిక్స్ ప్రారంభోత్సం పాల్గొన్న ప్రముఖులు..

మేకార్తి దినపత్రిక

ఆదివారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్ క్లినిక్స్ ను పి ఏ సి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ల తో కలిసి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమం లో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, మాజీ కాన్సిలర్ లు రవీందర్ రావు, మోహన్ గౌడ్ లు, నాయకులు రామ్మోహన్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి, మిరియాల రాఘవ రావు, మంత్రి ప్రగడ సత్య నారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పార్క్ క్లినిక్స్ నిర్వాహకులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.



## రోడ్లు, డ్రైనేజ్ సమస్యలపై స్పందించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి



మేకార్తి దినపత్రిక

నాగారం మున్సిపల్ పరిధి మల్లికార్జున నగర్ కాలనీ,రాజ్ శుక్ నగర్ కాలనీ వాసుల పిలుపుమేరకు ఆదివారం నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హాజరై కాలనీలలో సందర్శించి రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు గురించి కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ ల సమస్యలపై స్పందించి వాటి అభివృద్ధికి సంపూర్ణ సహకారాలు అందిస్తూ వాటి సమస్యలకు పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే. దాసు,వేణుగోపాలరావు, సంజయ్,బిక్షపతి, తిరుపతయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజలకు వరం

- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

మేకార్తి దినపత్రిక


ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆపన్నహస్తం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దానికి సహకరిస్తున్న మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కి కృతజ్ఞత కల్గి ఉండాలని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేశవరం గ్రామానికి చెందిన కాసుల మల్లేష్ కి రూ.27,500 /- ఇరవై ఏడు వేల ఐదు వందలు, ఉప్పెన కృష్ణవేణి కి రూ.60,000/- వేల రూపాయల చెక్కుని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏదైనా జబ్బు చేసిన నిరుపేదలు ఆసుపత్రుల్లో వైద్య చికిత్స చేసుకున్న తర్వాత అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, మైనార్టీ నాయకులు యూసుఫ్, ఇతర కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# జోడీ కుదిరిందా?



'ఆజాద్' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రేక్షకుల్ని అలరించింది రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ. ఈ చిత్రంతోనే సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ యువ కథానాయిక.. ఇప్పుడు తన తదుపరి సినిమా కోసం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె, 'కిల్' ఫేమ్ లక్ష్యతో కలిసి ఓ చిత్రంలో నటిస్తుందట. దీనికి 'యాన్ యాక్షన్ హీరో' ఫేమ్ అనిరుధ్ అయ్యర్ దర్శకత్వం వహిస్తున్నట్లు సమాచారం. "ఓ సరికొత్త రొమాంటిక్ ప్రేమకథతో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇంకా పేరు ఖరారు కానీ ఈ ప్రాజెక్టుతో తొలిసారి తెరను పంచుకోబోతున్న రాషా, లక్ష్య జోడీ ఆకట్టుకునేలా ఉంటుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌తో సందడి చేశారు లక్ష్య.



### భర్త మహాశయులకు

# విజ్ఞప్తి!

కథానాయకుడు రవితేజ.. దర్శకుడు కిశోర్ తిరుమల కలయికలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా స్పెయిన్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకునేందుకు సిద్ధమైంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా కీలక సన్నివేశాలతో పాటు రెండు పాటల్ని తెరకెక్కించేందుకు ప్రణాళిక రచించారు. ఇప్పుడీ చిత్ర టైటిల్‌కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇన్నాళ్లు దీని కోసం 'అనార్కలి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగగా.. ఇప్పుడు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు వైపు చిత్ర బృందం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. త్వరలో ఓ ప్రత్యేక వీడియోతో ఈ టైటిల్‌పై స్పష్టత ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇది రవితేజ మార్క్ యాక్షన్, వినోదాల మేళవింపుతో సాగే కుటుంబ కథా చిత్రంగా ఉండనుంది. సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



### అలా వచ్చిన ఏ అవకాశాన్నీ

# తిరస్కరించను

వైవిధ్యమైన కథలు, సహజమైన నటనతో సినీప్రియుల మదిని దోచుకుంటుంది అందాల తార రుక్మిణీ వసంత్. అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటోన్న ఈ తార.. ప్రస్తుతం 'కాంతార: చాప్టర్ 1' సినిమాతో రిషబ్ శెట్టితో కలిసి థియేటర్లలో సందడి చేస్తోంది. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ చిత్రంలో యువరాణి కనకవతి పాత్రలో కనిపిస్తూ అలరిస్తుంది రుక్మిణి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

"నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఆయన ప్రీమియర్స్ చూడడం వల్లే నాకు ఇందులో అవకాశం వచ్చిందని అనుకుంటున్నా. 'కాంతార' చిత్రబృందం ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా? అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఇందులో నటిస్తానని కలలో కూడా ఊహించలేదు. ప్రస్తుతం ఈ సినిమాకు థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రం నన్ను సవాలు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఎలాంటి కథలు ఎంచుకోవాలో నేర్పించింది. రిషబ్ శెట్టి ఈ చిత్రానికి మూల స్తంభం".

**భిన్నమైన పాత్రలకే నా ప్రాధాన్యం**

"సప్తసాగరాలు దాటి' సినిమా నుంచి ఇప్పుడు వచ్చిన 'కాంతార: చాప్టర్ 1' వరకు నేను పోషించిన పాత్రలు అద్భుతమైనవి. కొన్ని సందర్భాల్లో చాలా మంది వెనక్కి తిరిగి చూసుకుంటే మీ ప్రయాణం ఎలా అనిపిస్తుందని అడుగుతుంటారు. కానీ ఇంకా నాకు ఆ సమయం రాలేదు. భవిష్యత్తులో వస్తుందని ఆశిస్తున్నా. ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం గురించి చెప్పాలంటే విభిన్న రకాల పాత్రలను ఎంచుకోవడానికే ప్రయత్నించాను. వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చా. ఎంపిక చేసుకున్న ప్రతి పాత్రకి నా వంతు కృషి చేసి.. ఫలితాన్ని ప్రేక్షకులకే వదిలేస్తా. నాలో ఉన్న ప్రతిభను గుర్తించి మంచి అవకాశాలు రావడం వల్లే.. సినీరంగంలో ఇంత దూరం వెళ్లగలిగాను".

**స్కూల్ సమయంలోనే**

"ప్రస్తుతం సినీతారలు భాషతో సంబంధం లేకుండా సినిమాల్ని ఎంచుకుంటున్నారు. నేను కూడా అదే బాటలో వెళ్తానని కచ్చితంగా చెప్పలేను. కానీ అవకాశాలు వస్తే.. అందమైన పాత్రలు లభిస్తే తప్పకుండా అంగీకరిస్తా. స్కూల్లో ఉన్నప్పటి నుంచే మలయాళ సినిమాలు చూసేదాన్ని. సహజత్వానికి చాలా దగ్గరగా ఉంటాయి. హిందీ, మలయాళం, తెలుగు, తమిళం ఇలా ఏ భాషలోనైనా ఒక రొమాంటిక్ కామెడీ చిత్రం చేయాలనే కోరిక ఉంది. ఇలాంటి ప్రాజెక్టుల కోసం ఎదురుచూస్తున్నా. త్వరలోనే నా కోరికలు నెరవేరుతాయని భావిస్తున్నా. నన్ను వెతుక్కుంటూ వచ్చిన అవకాశాలను అంగీకరిస్తాను.. తప్పా తిరస్కరించను".


**ఇవన్నీ తాత్కాలికం**

"ఈ మధ్య నన్ను క్రష్ లాంటి పదాలతో పిలుస్తున్నారని కొందరు చెప్పారు. ఇలాంటివి వినడానికి చాలా మధురంగా ఉంటాయి. కానీ వీటి గురించి ఎక్కువగా ఆలోచించను. ఎందుకంటే ఇవన్నీ తాత్కాలికమైనవి. కాలక్రమేణా అవి మారుతుంటాయి. ఒక్క విషయంలో మాత్రం చెప్పలేనంత సంతోషంగా ఉన్నా. అదేంటంటే.. నన్ను 'సప్తసాగరాలు దాటి'లోని ప్రియ పాత్రతో ప్రేక్షకులు పిలుస్తుంటారు. ఆ పాత్ర వారికి చాలా చేరువయ్యింది. మొదట్లో దీన్ని అభిమానులు ఎలా స్వీకరిస్తారో అని అనుకున్నా. కానీ ఇంత సింప్లిసిటీతో కూడిన పాత్రను కూడా సినీప్రియులు ఆదరించినందుకు ఆనందంగా ఉంది".



# నవ్వులు పంచే పురుషుడు

సప్తగిరి, పవన్ కల్యాణ్, కసిరెడ్డి రాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులుగా వీరు ఉలవల తెరకెక్కించిన చిత్రం 'పురుషః'. బత్తుల కోటేశ్వరరావు నిర్మించారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్, అనైరా గుప్తా కథానాయికలు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర బృందం ప్రకటించింది. "ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ సినిమాకి సంగీతం: శ్రవణ్ భరద్వాజ్.



# ప్రేమ.. సస్పెన్స్.. థ్రిల్

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రధారులుగా నాగ రాజశేఖర్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'ఓ చెలియా'. రూపశ్రీ కోవూరు నిర్మించారు. అజయ్ ఘోశ్ కీలక పాత్ర పోషించారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే హీరో నవీన్ చంద్ర ఇటీవల ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. "కొంచెం కొంచెంగా" అంటూ సాగే ఈ పాటకు ఎంఎం కుమార్ స్వరాలందించగా.. సుధీర్ బగాడి సాహిత్యమందించారు. వాగ్దేవి, మనోజ్ ఆలపించారు. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ.. "ప్రేమ, సస్పెన్స్, థ్రిల్.. ఇలా అన్ని అంశాల్ని కలగలిపి ఈ చిత్రం తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఇది తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుందని నమ్ముతున్నా" అన్నారు. ఈ సినిమాకి కూర్పు: ఉపేంద్ర, ఛాయాగ్రహణం: సురేశ్ బాలా.

# వాళ్ల ఘర్షణతో..

## కాంతార కథ అప్పుడే పుట్టింది




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిషబ్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 20 ఏళ్ల క్రితం తన గ్రామంలో జరిగిన ఓ ఘర్షణ నుంచి కాంతార కథ పుట్టిందని చెప్పారు. అందరూ ఈ సినిమా క్లైమాక్స్ గురించి మాట్లాడుకుంటున్నారని.. తాను కేవలం ఆ సన్నివేశాల విజువల్స్ మాత్రమే ఊహించుకున్నానని.. తన వెనక ఏదో శక్తి ఉండి వాటిని రాయించిందని నమ్ముతున్నట్లు తెలిపారు.

"ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరిస్తారని తీసే సమయంలోనే అనిపించింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే కథ. ఇలాంటివి ఎప్పుడూ ఆదరణను సొంతం చేసుకుంటాయనే నా నమ్మకం మరోసారి నిజమైంది. ఆలోచింపజేసే విషయం కథలో ఉంటే ప్రేక్షకులు కచ్చితంగా థియేటర్ వెలుపల కూడా దాని గురించి చర్చించుకుంటారు. మన కంటెంట్ సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా తీయాలి. అలా తీయలేకపోతే అది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమవుతుంది"

"20 ఏళ్ల క్రితం మా గ్రామంలో జరిగిన ఓ సంఘటన కాంతార కథ రాయడానికి సాయపడింది. వ్యవసాయ భూమి కోసం ఒక అటవీ అధికారికి, రైతుకు మధ్య ఘర్షణ జరిగింది. దాన్ని నేను ఇద్దరు మనుషుల మధ్య ఘర్షణగా చూడలేదు.. ప్రకృతిని కాపాడే వారి మధ్య ఘర్షణగా చూశాను. ఈ అంశంతో కథ రాయాలని నిర్ణయించుకున్నాను. మన సంస్కృతి మొత్తం వ్యవసాయం చుట్టూ ఎలా తిరుగుతుందో ఆలోచించడం ప్రారంభించాను" అని తెలిపారు.

# గర్భిణుల హత్యలు



వజ్ర యోగి, శ్రేయ భర్తీ జంటగా సుధాకర్ పాణి తెరకెక్కించిన చిత్రం 'సి మంతం'. ప్రశాంత్ టాటా నిర్మించారు. ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు తేజ ఇటీవల విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "టీజర్ ఆసక్తిరేకెత్తించేలా ఉంది. బీజీఎం, విజువల్స్ చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. సినిమా విజయవంతమవ్వాలని కోరుకుంటున్నా" అన్నారు. "ఇదొక విభిన్నమైన క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్. గర్భిణీలపై జరిగే హత్యల నేపథ్యంలో సాగుతుంది" అని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకి సంగీతం: ఎస్.సుహాస్.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com

## రిపోర్టర్లు కావలెను

నమస్తే ఇందూర్ దిన ప్రతికలో తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారిగా విలేకర్లు కావలెను.
స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గల వారిగా
ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారిగా విలేకర్లు కావలేను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై
అవగాహన తెలుగు భాషపై
ప్రవీణ్యం, అనుభవం కలిగిన అభ్యర్థులు
ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు.
అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.

సంప్రదించాల్సిన ఫోన్



# నమస్తే ఇందూర్

తెలుగు దిన పత్రిక NAMASTE INDUR TGTEL/25/A1412

Volume: 1 Issue: 64 | సోమవారం | 06-10-2025 | పేజీలు : 8 | వెల 4 /-


# గొర్రెల వివరాలు అడగవద్దని చెప్పా..

# కోళ్లు.. కులగణనపై డీకే

కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉండడంతో.. అధికారులు సర్వేను మరింత వేగవంతం చేశారు.



- గడువు సమీకరణ: కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన కులగణన పూర్తి కావడానికి మరో మూడు రోజులే (అక్టోబర్ 7 నాటికి) మిగిలి ఉండటంతో అధికారులు సర్వేను వేగవంతం చేశారు.
- ఉపముఖ్యమంత్రి సూచనలు: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సర్వేకు వెళ్లే అధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు.
- వ్యక్తిగత ప్రశ్నలపై నిషేధం: ప్రజలను వారికున్న కోళ్లు, గొర్రెలు, మేకలు, బంగారం వంటి వ్యక్తిగత వివరాలు, ఇతర పంచుకోలేని ప్రశ్నలు అడగవద్దని డీకే శివకుమార్ సూచించారు.
- సర్వే స్వభావం: సర్వే చేస్తున్న అధికారులు స్వతంత్ర కమిషన్‌కు చెందినవారని ఆయన పేర్కొన్నారు.
- 2015లో జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన జరిగింది.
- ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తి నివేదిక తయారుచేసి గత ఏడాది ప్రభుత్వానికి సమర్పించారు.
- నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కులగణనను చేపట్టింది.
- ప్రస్తుత సర్వే గడువు: ప్రస్తుత సర్వే సెప్టెంబరు 22న ప్రారంభమై, అక్టోబర్ 7న ముగియనుంది.

## వాణిజ్య నౌక 'శివాలిక్'.. తొలిసారి విశాఖ పోర్ట్‌కు రాక




## నార్సింగిలో బీఎండబ్ల్యూ కారు బీభత్సం.. గాల్లోకి ఎగిరి పడిన మహిళ



## 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో రేపు విచారణ..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో రేపు(సోమవారం) విచారణ జరగనుంది. సుప్రీంకోర్టులో తమ వాదనలు బలంగా వినిపించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం తరపున సింగ్వి, దవే వాదనలు వినిపించనున్నారు. ఇద్దరు న్యాయవాదులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇప్పటికే మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఢిల్లీ ప్రయాణం అయ్యారు.కాగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత బిల్లును గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఇలాంటి సమయంలో తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు.

## సిద్ధమైన ప్రభుత్వం



## బస్సు ఛార్జీలు పెంచితే బడుగుజీవులు ఎలా బతకాలి?



హైదరాబాద్: జంట నగరాల్లో బస్సు ఛార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. సిటీ బస్సు ఛార్జీలను ఏకంగా రూ.10 పెంచారని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారన్నారు. ఛార్జీల పెంపుతో ప్రతి ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు.

## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి

హైదరాబాద్: కారు అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.2లక్షలు పోగొట్టుకున్నాడు.



## ముగిసిన దసరా సెలవులు.. విజయవాడ-హైదరాబాద్ హైవేపై వాహనాల రద్దీ



## హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం



## కాకా వెంకటస్వామి మాట ఇస్తే తప్పరు: ఎంపీ గడ్డం వంశీకృష్ణ



కాకా వెంకటస్వామి స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ఆదివారం (అక్టోబర్ 05) హైదరాబాద్ రవీంద్ర భారతీలో ఏర్పాటు చేసిన కాకా 96వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన..

## జీఎస్టీ పెంచింది మీరే..

### తగ్గించినట్లు డ్రామాలు ఆడుతున్నదీ మీరే: హరీశ్‌రావు

హైదరాబాద్: మోసగించడం, దోచుకోవడంలో కాంగ్రెస్, భాజపా దొందూ దొందేనని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒక పార్టీది మోస చరిత్ర, మరో పార్టీది ద్రోహ చరిత్ర అన్నారు. చోటా భాయ్, బడే భాయ్ ఇద్దరిదీ ఒకే తీరు అని విమర్శించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండల భాజపా నేతలు హరీశ్‌రావు సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో సంగారెడ్డి జడ్పీ స్థానం తమ పార్టీదే అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గులాబీ జెండా ఎగురుతుందని చెప్పారు.





## అద్దె కారు కోసం సెర్చ్ చేసి.. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన హైదరాబాద్ వాసి



హైదరాబాద్: కారు అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్న ఓ వ్యక్తి రూ.2లక్షలు పోగొట్టుకున్నాడు. సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

## నా రాజీనామా ప్రచారం అవాస్తవం: దానం నాగేందర్



హైదరాబాద్: ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. "నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదు. నేనంటే గిట్టనివాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

# బజారుకెక్కిన కాంగ్రెస్ గ్రూప్ రాజకీయాల పంచాయతీ - తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. అనిల్ జహీరాబాద్ ఇంచార్జ్.**
మన రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ రూలింగ్ లోకి వచ్చి దాదాపుగా రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా మన జహీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు మాత్రం గ్రూపు తగాదాలతోనే కాలం గడిచిపోతుంది, కానీ ఏ మాత్రం కూడా మన జహీరాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి చేసింది మాత్రం శూన్యం ఎందుకంటే ఎంతసేపు వాళ్లకి పోస్టుల మీద లేదా అధికారం చెలాయించుకోవడం మీద ఉన్న శ్రద్ధ జహీరాబాద్ అభివృద్ధి పైన లేకపోవడం చాలా చాలా బాధాకరమైన విషయం.కాంగ్రెస్ నాయకులు సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారు. ఇలాంటి లీడర్స్ నా మన జహీరాబాద్ నియోజకవర్గంలో ఆలయ కమిటీలు గాని, పారిశ్రామికవేత్తలు గానీ వీరిని ఆదర్శంగా తీసుకొని స్టేజిల మీద కూర్చోబెట్టి సన్మానాలు చేసి అందలం ఎక్కిస్తున్నారు. ఇలాంటి వాళ్ళని కార్యక్రమాలకు పిలిచి స్టేజీల మీద కూర్చోబెడితే వీళ్ళు సమాజానికి ఏం మెసేజ్ ఇస్తారు.మన నియోజకవర్గం లో చాలా చాలా సమస్యలు ఉన్నాయి, ఆ సమస్యలని తీర్చకుండా గ్రూపు తగాదాలతో అటు మీ కార్యకర్తల్ని ఇటు ప్రజల్ని కష్టకాలంలోకి నెట్టేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి గారు, మీరు ఒక ప్రోటోకాల్ పోస్ట్ లో ఉన్నారు. సెట్విన్ ద్వారా యువతని డెవలప్ చేసి ఉపాధిని కల్పించే విధంగా ఆలోచించండి అంతే గాని వార్డ్ మెంబర్ స్థాయిలేని రాజకీయం ఎలా చేయాలో తెలియని లీడర్ల చెప్పుడు మాటలు విని ఇలాంటి చిల్లర పంచాయతీల్లోకి వెళ్లి మీ స్థాయిని ఒక కార్యకర్త స్థాయికి దిగజార్చుకోకండి. ఈ చిల్లర పంచాయతీలో ప్రోటోకాల్లో లేని వాళ్ళు పోస్టులు లేని లీడర్లు మాత్రమే వెళు తుంటారు. మీరు హుందాగా నడుచుకునే లీడర్ అని నేను భావిస్తున్నాను అందుకే నేను మీకు ఈ



సూచన చేయాలని అనుకుంటున్నాను ఇట్లు, జ్యోతి పండాల్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# జెడ్పీఎస్ఎస్ ఆత్మకూరు పూర్వ విద్యార్థుల హృదయపూర్వక సేవా కార్యక్రమం

**– ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సాయం**

**నమస్తే ఇందూర్/ఆత్మకూరు**
జెడ్పీఎస్ఎస్ ఆత్మకూరులో 2005-06 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు సాయం అందించారు. గుడేపాడు గ్రామానికి చెందిన లావణ్య కుటుంబానికి ?10,000, అదే గ్రామానికి చెందిన బలబద్ర రాకేష్ తల్లికి ?5,000, పసరుగొండకు చెందిన కోరే శ్రీశైలం తల్లికి ?5,000, ఆత్మకూరు కి చెందిన చిమ్మని స్వాతి కుటుంబానికి ?5,000, అలాగే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆత్మకూరు వాసి ఆర్. సురేష్‌కు చికిత్స నిమిత్తం ?5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సేవా కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వరుణ్ గౌడ్, దేవేందర్, వినయ్ కుమార్, జ్ఞానేశ్వర్, రామరాజు, నత్తి అనిత, లావణ్య, రమేష్, సురేష్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. సాయం అందుకున్న కుటుంబాలు పూర్వ విద్యార్థుల ఈ



మానవతా కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలిపారు. “ఇలాంటి స్ఫూర్తిదాయక చర్యలు సమాజంలో మానవతా విలువలను పెంచుతాయి” అని స్థానికులు అభినందించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అండర్ 14 బాయ్స్, అండర్ 17 బాయ్స్ మరియు గర్ల్స్ బాక్సింగ్ జట్టు ఎంపిక

**నమస్తేఇందూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5**
ఆదివారం కొత్తగూడెం సి.ఈ.ఆర్ క్లబ్ నందు గల నికత్ జరీనా బాక్సింగ్ రింగ్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ జట్టు ఎంపికలు జరిగినవి. ఈ పోటీల్లో పథకాలు సాధించిన వారు అండర్ 14 బాయ్స్ 34-36కేజీ ల విభాగంలో ఆర్. గణేష్, 36-38కేజీ ల విభాగంలో కే.ధనుష్, 28-30కేజీ ల విభాగంలో టి. మణికంఠ, 38-40 కేజీ ల విభాగం లో k. పార్థు, 42-44 కేజీ ల విభాగంలో వీ.తనుష్ తేజేష్,46-48 కేజీ ల విభాగంలో అబ్దుల్ హసన్, 48-50కేజీ ల విభాగంలో వీ. సాయి కిరణ్.అండర్ 17 బాయ్స్ 54-57 కేజీ ల విభాగంలో కే. అరుణ్ కృష్ణ, 46-48 కేజీ ల విభాగంలో షేక్ అరహాన్ ఆలీ, 52-54 కేజీ ల విభాగంలో వీ.భార్గవ్ తేజా, 57-60 కేజీ ల





విభాగంలో సయ్యద్ అబ్దుల్ మాలిక్..అండర్ 17 గర్ల్స్ 46-48 కేజీల విభాగం లో టి.హాసిని, 52-54 కేజీల విభాగంలో బి.రూప, 54-57 కేజీ ల విభాగంలో కే. హారిక, 57-60 కేజీ ల విభాగంలో బి.జాహ్నవి, 60-63 కేజీ ల విభాగంలో పి.ఖ్యాతి భువన శ్రీ, 63-66 కేజీ ల విభాగం లో కే.సానియా అర్హత సాధించారు వీరు అందరూ కూడా రాష్ట్ర స్థాయిలో జరగబోవు బాక్సింగ్ పోటీల్లో పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్కూల్ గేమ్స్ సెక్రటరీ నరేష్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్ మరియు బాక్సింగ్ కోచ్ మట్టపర్తి మానస మరియు శ్రీనివాస్ పాల్గొన్నారు..

# జీవనోపాధిని చిదిమేసిన బీభత్సం



**(నమస్తే ఇందూర్) 05-10-25**
అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో తెల్లవారుజామున జరిగిన భయానక ప్రమాదంలో ఓ నిరుపేద చిరు వ్యాపారి యొక్క జీవనాధారం పూర్తిగా ధ్వంసమైంది. వినాయకపురంలో గుర్తు తెలియని వేగవంతమైన వాహనం ఒకటి రోడ్డు పక్కన ఉన్న ఫ్రైడ్రైస్ బండిని, దాని వెనుక ఉన్న దుకాణాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ బీభత్సం సృష్టించిన డ్రైవర్, ఆ వెంటనే వాహనాన్ని అక్కడి నుంచి తీసుకెళ్లి పరారయ్యాడు.ఈ ఘోర ప్రమాదంలో చిరు వ్యాపారి రమేష్‌కు సుమారు రూ. 50 వేల విలువైన ఆస్తి నష్టం వాటిల్లింది. రమేష్‌కు జీవనోపాధిగా ఉన్న ఫ్రైడ్రైస్ బండి, దుకాణం పూర్తిగా దెబ్బతినడంతో, ఆయన తన ఆదాయ మార్గాన్ని కోల్పోయారు. కళ్ల ముందే తన జీవనాధారం నాశనం కావడంతో, వ్యాపారి రమేష్ తీవ్ర ఆవేదన, దుఃఖం వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు ఈ ఘటనపై స్పందిస్తూ, నిబంధనలను ఉల్లంఘిస్తూ అతి వేగంతో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడు రమేష్‌ను ఆదుకోవాలని కోరుతున్నారు.

# క్షత్రియులకు కోర్టు కేసులు ఉచితంగా వాదిస్తాను

**– న్యాయవాది గటడి ఆనంద్**
**– సమాచార హక్కు చట్టం జిల్లా కన్వీనర్**



**ఆర్మూర్, నమస్తే ఇందూర్ అక్టోబర్ (5)**
ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది క్షత్రియ కులస్తుడు గటడి ఆనంద్ సమాచార హక్కు చట్టం జిల్లా కన్వీనర్ వివిధ బ్యాంకులకు సలహాదారుడు బ్యాంకు రుణాలు పొందే వారికి సూచనలు మరియు వారికి సహాయకారిగా కేంద్రీయ న్యాయవాది ఎంఏ ఎల్ ఎల్ బి ( ఎల్ ఎల్ ఎం) నోటరీగా విధులు నిర్వహిస్తు, అలాగే క్షత్రియులకు ఎలాంటి డబ్బులు ఆశించక ఉచితంగా నోటరీ సేవలు అందిస్తున్నారు. న్యాయవాది గటడి ఆనంద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు గా క్షత్రియ కులస్తులకు బంధుమిత్రులకు నోటరీ సేవలను ఉచితంగా అందించడమే కాకుండా, సమాచార హక్కు చట్టంపై ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో సదస్సులు సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించానాని తెలిపారు. ప్రస్తుతం మన క్షత్రియ బంధువులకు ఎలాంటి చట్టపరమైన కేసులు ఉన్నా తనను సంప్రదిస్తే వారికి ఏ క్షణానైనా అందుబాటులో ఉండి ఉచితంగా వారి కేసులను వాదిస్తానని పత్రిక ముఖ0గా ఆయన తెలిపారు. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న గటడి ఆనంద్ అభినందనీయులు..

# హరీష్ రావు ను దసరా శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కె యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**
సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాజీ మంత్రి హరీష్ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలసి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసం వద్ద నియోజకవర్గ BRS శ్రేణులతో కలసి ఎమ్మెల్యే



చింతా ప్రభాకర్ హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ..కార్యక్రమం లో TNGOS రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చక్రపాణి ,మాజీ ఆత్మకమిటి చైర్మన్ కృష్ణ గౌడ్, శంకర్ గౌడ్, ఇంద్రారెడ్డి, BRS పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా మెదక్ జిల్లా'స్థానిక' ఎన్నికలు.. అంతా గప్చుప్..!

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**




ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా పార్టీల్లో ఎక్కడా చలనం కనిపించడం లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎక్కడ కూడా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, BRS, BJP గ్రామ కమిటీ లేదా మండల మీటింగ్ నిర్వహించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను చేపట్టలేదు. 8న హైకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందోనని వేచి చూసే ధోరణిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. BCరిజర్వేషన్లపై ఏవిధంగా తీర్పు వస్తుందో అని నాయకులు, కార్యకర్తలు టెన్షన్ పడుతున్నారు. దీనిపై మీ కామెంట్.

# భారీ వరదకు దెబ్బతిన్న ఏడుపాయల ఆలయం..

**నమస్తే ఇందూర్/ అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



గత 50 రోజులుగా జలదిగ్బంధంలో ఉన్న ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం తీవ్రంగా దెబ్బతిన్నది. వీడియో చూస్తుంటే మనసు తరుక్కుపోతోందని స్థానికులు అంటున్నారు. ఆలయం పిల్లర్లు, బారికేడ్లు, గ్రిల్స్, అన్ని విభాగాలు దెబ్బతిన్నాయి. విద్యుత్ వైర్లు పనికిరాకుండా పోయాయి. ఇప్పుడిప్పుడే గంగమ్మను వీడుతున్న వన దుర్గా మాత ఆలయానికి పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. పునర్ వైభవం రావాలంటే రూ.లక్షలు కావాలి.

# హమ్మయ్యా. వన దుర్గని వీడుతున్న గంగమ్మ


**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5 కె యాదయ్య స్టాఫ్ రిపోర్టర్**



సుమారు 50 రోజుల తర్వాత ఏడుపాయల వనదుర్గా మాతను గంగమ్మ వీడుతోంది. ఆగస్టు 14న మంజీరాకు భారీ వరద వస్తుండడంతో ఏడుపాయల వన దుర్గా మాత ఆలయానికి తాళం వేసిన విషయం తెలిసిందే. దీంతో రాజగోపురం వద్ద ఉత్సవ విగ్రహానికి పూజలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో సింగూరు నుంచి లక్ష ఇరవై వేల క్యూసెక్కుల వరకు నీటిని వదలడంతో మంజీరా నది ఉద్ధృతంగా ప్రవహించింది. ఇప్పుడిప్పుడే మంజీరా శాంతించి వరద తగ్గుముఖం పట్టింది.

# బిజెపి పార్టీ కి సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ రాజీనామా....

**నమస్తే ఇందూర్ వార్త హత్నూర అక్టోబర్ 05**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం భారతీయ జనతా పార్టీకి భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ రాజీనామా చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీల్లో దళితులకు తగిన న్యాయం జరగడం లేదని ఇంకా కులవక్ష వివక్షతో భారతీయ జనతా పార్టీ లాంటి కొన్ని సంఘాలు మద్దతుతో ఇంకా కుల యొక్క వివక్షత చూపుతున్నాయి కావున దళిత నాయకులు ఎంత కష్టపడ్డా వారికి గుర్తింపు ఉండదని నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాల వల్ల కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న నియోజకవర్గ ముఖ్య నాయకులు ముందుగా పార్టీలకు వచ్చిన వారికి కాకుండా కొత్తగా వచ్చిన వారికి స్థానిక సంస్థల ఎలక్షన్ల లో అవకాశం ఇవ్వడం నూతనంగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించకుండా అవమాన పరుస్తున్నారు అని తీవ్ర వేదానికి గురై పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు గునుకుంట్ల కమలాకర్ తెలిపారు ప్రస్తుతం తను ఏ పార్టీలో చేరడం లేదని తెలంగాణ ఉద్యమం నుండి విద్యార్థి దశ నుండి ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు ఎన్నో పార్టీ కార్యక్రమాలు చేశాను ప్రజాసేవ కోసమే ఉంటానని కమలాకర్ తెలియజేశారు.

# నీటి ఎద్దడి ఖాజాపూర్ గ్రామస్తులు

**నమస్తే ఇందూర్/ అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అంటే గ్రామ పంచాయతీ కార్యదర్శి దురుసుగా మాట్లాడాడని సంగారెడ్డి సిర్గాపూర్ ఖాజాపూర్ గ్రామస్థులు వాపోయారు. పొలాల నుంచి బిందెలతో నీళ్లు తెచ్చుకుంటున్నామని, అధికారులకు సమస్యలు పట్టడం లేదని మండిపడ్డారు. వీధుల్లో మొత్తం మురుగు ప్రవహిస్తోందని, వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. ఇలా ఈఒక్క గ్రామమే కాదు ఉమ్మడి MDK జిల్లాలో అనేక గ్రామాల పరిస్థితి

# తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో భారీ డ్రగ్స్ పట్టివేత

**నమస్తే ఇందూర్/ అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**




తెలంగాణ - కర్ణాటక అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు సంగారెడ్డి జిల్లా మడ్గి గ్రామ శివారు ఎక్సైజ్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 46 కిలోల నైట్రోజెఫమ్ మత్తు పదార్థాలను గోవా నుండి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులో స్వాధీనం చేసుకున్నారు. గుల్బర్గాలో ఓ వ్యక్తి బస్సులో వేశాడని వాటిని హైదరాబాద్‌లో తీసుకుంటారని డ్రైవర్ పోలీసులకు తెలిపారు. వీటి విలువ రూ. 73,12,50 ఉంటుందని అంచనా. డ్రైవర్‌ను అరెస్టు చేసి బస్సును స్వాధీనం చేసుకున్నారు.

# '12 మంది నోడల్ అధికారుల నియామకం'

**నమస్తే ఇందూర్/ అక్టోబర్ 5. కే యాదయ్య స్టాప్.రిపోర్టర్**



స్థానిక సంస్థల ఎన్నికల కోసం 12 మంది నోడల్ అధికారులను నియమిస్తూ కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటేశ్వర్లకు సిబ్బంది నియామకం, అఖిలేశ్ రెడ్డికి బ్యాలెట్ బాక్సులు, అరుణకు రవాణా, రామాచారికి శిక్షణ కార్యక్రమాలు, స్వప్నకు సామగ్రి పంపిణీ, జగదీశ్కు ఎన్నికల ప్రవర్తన నియమావళి, బలరాంకు వ్యయ పరిశీలన, సూర్యారావుకు రిపోర్టుల పరిశీలన, బాలరాజుకు బ్యాలెట్, పోస్టల్ పేపర్ల ముద్రణ అప్పగించారు.

# 45.రోజుల్లో చలాన్ కట్టకపోతే బండి సీజ్.

**నమస్తే ఇందూరు/ అక్టోబర్ 5. కె యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్రం కీలక సవరణలు ప్రతిపాదించింది. నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే రవాణాశాఖ అదనపు కార్యదర్శికి పంపొచ్చని కేంద్రం పేర్కొంది.ఐదుకు మించి చలాన్లుంటే వాహనదారుడి లైసెన్స్ రద్దు చేసే అవకాశం 45రోజుల్లో (ప్రస్తుతం 90 రోజులు) చలాన్ కట్టకపోతే వాహనం సీజ్ చలాన్లు ఆలస్యం చేస్తే ఆ వాహనంపై లావాదేవీలు జరపకుండా నిబంధన రూల్స్ అతిక్రమిస్తే 3రోజుల్లో నోటీసులు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఆర్మూర్, నమస్తే ఇందూర్ అక్టోబర్ (5)**

వేల్పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1989 - 90 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం వేల్పూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం సమీపంలో అలాయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు అంతా ఒకే చోట కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 35 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దసరా తర్వాత ఆదివారం స్నేహితులంతా ఒకే చోట కలుసుకొని పూర్వ అనుభవాలను గుర్తుచేసుకొని ఉల్లాసంగా గడిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని తమ అనుభవాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ బ్యాచ్ లో కొందరు టీచరులు లాయర్లుగా రాజకీయ నాయకులుగా, జర్నలిస్ట్ లుగా, బిజినెస్ మ్యాన్ గా సెట్ లేనట్లు తెలిపారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ఒకరికొకరు సలహాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీణ్ కుమార్, డాక్టర్ ప్రేమానంద్, రేగుళ్ల రాములు, నల్ల సుభాష్ రెడ్డి, హరికృష్ణ, రామ్మోహన్ రెడ్డి, అశోక్, శ్రావణ్, డాక్టర్ రమేష్, అరవింద్, మహేష్, అనంతరావు, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 8న జడ్పీటీసీ అభ్యర్థుల ప్రకటన

**- ఒక్కో స్థానానికి ముగ్గురు చొప్పున పేర్లను.. పంపాలని జిల్లా కమిటీలకు పీసీసీ ఆదేశం**
**- నేడు సాయంత్రం అందనున్న జాబితాలు**
**- రేపు పరిశీలన.. 7న రేవంత్‌తో భేటీ**

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ.. తమ జడ్పీటీసీ అభ్యర్థుల జాబితాను ఈ నెల 8న ప్రకటించనుంది. ఈ అభ్యర్థులను రాష్ట్ర స్థాయిలో పీసీసీ ఖరారు చేయనుంది. ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను డీసీసీల స్థాయిలోనే పరిశీలించి ప్రకటించనున్నారు. కాగా, జడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసేందుకు అర్హులను గుర్తించి ఒక్కో స్థానం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఆదివారం (ఈ నెల 5) సాయంత్రానికి పంపాలని ఆయా జిల్లా పార్టీ కమిటీలను పీసీసీ ఆదేశించింది. ఈ విషయంలో ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర సీనియర్ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. స్థానికంగా మంచిపేరు, అందరినీ సమన్వయం చేసుకునే నేర్పు కలిగి, పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసే నాయకుల పేర్లను సూచించాలని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా.. ఆయా ప్రాంతాల్లో బీసీల నాయకత్వాన్ని బలపరిచేలా ఈ జాబితాలు ఉండాలని తెలిపింది. కాగా, ఆయా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల నేతృత్వంలో జరిగిన పార్టీ ముఖ్యుల సమావేశాల్లో ఏకాభిప్రాయంతో ఆమోదించిన పేర్లతో రూపొందించిన జాబితాలు ఇప్పటికే పీసీసీకి చేరినట్లు తెలిసింది. ఇక ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల కు సంబంధించి ఎమ్మెల్యేలు, మండల స్థాయి కమిటీల అభిప్రాయాల మేరకు మూడేసి పేర్లను డీసీసీలకు పంపేలా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ నేతలను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం వరకు ఆయా జిల్లాల నుంచి అందిన జడ్పీటీసీ అభ్యర్థుల జాబితాలను సోమవారం రాష్ట్ర స్థాయిలో పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో సవరించనున్నట్లు తెలిసింది. అనంతరం ఈ నెల 7న పీసీసీ చీఫ్‌తోపాటు ఎన్నికల కమిటీ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమై ఆయా జిల్లాల నుంచి వచ్చిన జాబితాలను పరిశీలించి జాబితాపై నిర్ణయం తీసుకుంటారని పీసీసీ వర్గాలు పేర్కొన్నాయి.

**పోటీ తీవ్రంగా ఉంటే**

**సంప్రదింపులతో..!**



జడ్పీటీసీ అభ్యర్థిత్వాలకు పోటీ పడే అభ్యర్థుల మధ్య తీవ్రత ఉన్నట్లు గుర్తించిన స్థానాల నుంచి అవసరమైన పక్షంలో జాబితాలో పేర్లున్న వారిని సంప్రదించి ఖరారు చేయనున్నట్లు తెలిసింది. మొత్తంగా ఈ నెల 8వ తేదీ నాటికి జడ్పీటీసీ అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఒకవేళ ఏ స్థానాలకైనా ఏకాభిప్రాయం కుదరకపోతే.. వాటిని పెండింగ్‌లో పెట్టి నామినేషన్ల ఉపసంహరణ గడువు నాటికి సంప్రదింపులు కొనసాగించి అభ్యరు?థులను ఖరారు చేయాలని టీపీసీసీ యోచిస్తున్నట్టు తెలిసింది. ఇక ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులకు అభ్యర్థులను సంబంధిత మండల స్థాయి కమిటీల సమన్వయంతో డీసీసీ స్థాయిలోనే ఖరారు చేసి ప్రకటించాలని పీసీసీ సూచించింది. ఇదిలా ఉండగా శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు కోట నీలిమ, ఆత్రం సుగుణ, ప్రధాన కార్యదర్శి అంబటి రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ శక్తి అభియాన్ కమిటీ సమావేశమై స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి అవలంబించాల్సిన వ్యూహంపై చర్చించింది.

**రిజర్వేషన్ల వివరాలు ఇవ్వండి...**

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపుల సమగ్ర వివరాల జాబితాను అందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను టీపీసీసీ ఎన్నికల విభాగం కన్వీనర్ పి.రాజేశ్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి శనివారం లేఖ రాశారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందుగానే ఆయా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ఏర్పాట్లపై అభిప్రాయాలు తీసుకోవడం సంప్రదాయమని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా దశల వారీగా నిర్వహించనున్న స్థానిక ఎన్నికల తేదీల వివరాలు, ఏయే తేదీల్లో ఏయే స్థానాలకు ఎన్నికలు జరుగుతాయో, నామినేషన్లు, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీల వివరాలను తమకు అందించాలని విజ్ఞప్తి చేశారు. సానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలకు పలు సందేహాలున్నాయని, నివృత్తి చేయడానికి తక్షణం గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని కోరారు.

# వాంకిడిలో ఘనంగా మాజీ ఎంపీ గుడిసెల వెంకటస్వామి 96వ జయంతి

**నమస్తే ఇందూర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ రొడ్డ శంకర్, సెప్టెంబర్: 05**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఆదివారం రాష్ట్ర బొగ్గు గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తండ్రి మాజీ ఎంపీ గుడిసెల వెంకట స్వామి 96వ జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్దార్థ యువజన సంఘం, ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ తండ్రి మాజీ ఎంపీ గుడిసెల వెంకటస్వామి 96వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ




జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ గుడిసెల వెంకటస్వామి ఏడుసార్లు పార్లమెంట్ సభ్యులు గాను, రెండుసార్లు ఎమ్మెల్యే గా ను కొనసాగిన బలమైన దళిత సమాజ నాయకుడని అన్నారు. నాలుగు సార్లు పెద్దపెల్లి ఎంపీగా ను మూడుసార్లు సిద్దిపేట ఎంపీ గాను పనిచేశారని అదేవిధంగా రెండుసార్లు ఎమ్మెల్యే గాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పనిచేశానని ఇలాంటి గొప్ప నాయకులతో వాంకిడి మండలం తో ఆవిన భావ సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. బౌద్ధ సమాజ్ పెద్దలు దుర్గం లక్ష్మణ్, దుర్గాజీ నారాయణ దుర్గే లాంటి ఈ ప్రాంత నాయకులతో బలమైన సంబంధాలు కలిగి ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి పని చేశారని భారతీయ బౌద్ధ మహాసభ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రేలు అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, మండల అంబేత్కర్ సంఘం కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండురంగ జాడే, బౌద్ధ సమాజ్ కార్యదర్శి ప్రతాప్ రాంటికే, సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్, కొయ్యల మహేష్, నాయకులు విట్టల్, సంజీవ్, సంతోష్, వెంకటి, దయానంద్, తిరుపతి, ప్రశాంత్ , రమేష్, నూతన్, బుద్ధజీ, తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ ఉద్యోగి ఆదివాసి మహిళపై అర్ధరాత్రి అత్యాచారానికి యత్నం

**నమస్తే ఇందూర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅక్టోబర్ 5**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీలోని సోయంగంగులగూడెంలో ఈనెల 03వ తారీకు శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి ఆదివాసి మహిళపై అర్ధరాత్రి ఒంటరిగా ఉన్న సమయం చూసి అత్యాచారానికి ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ కేటీపీఎస్ ఉద్యోగిపై 04 వ తారీఖు శనివారం బాధితురాలుతో పాటు ఆ గ్రామ మహిళలందరూ కలిసి స్థానిక ములకలపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయితీ సోయం గంగుల గూడెంలో గ్రామస్తులు నిద్రిస్తున్న సమయంలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి అర్ధరాత్రి 12 గంటల సమయంలో TS 28 H 6893 నెంబర్ గల స్కూటీ వేసుకుని వచ్చి ఒక మహిళ ఇంట్లో దూరి అత్యాచారం చేయబోయాడు.ఇంతలో ఆ మహిళ కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల ఇండ్లలోని వారు ఇర్పా తులసమ్మ మరియు మెండి లక్ష్మి తానం లక్ష్మి



కీసర సునీత మరియు కొంతమంది మగవారు అక్కడికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నిందితుడు TS 28 H 6893 నెంబర్ గల స్కూటీని



వేసుకుని వచ్చినాడు ఇంతలో అందరూ చుట్టు ముట్టంతోనే అక్కడే వదిలేసి పారిపోయాడని బాధితురాలు, మరియు చుట్టు ప్రక్కల వారు తెలిపారు.

# ఏడుపాయులమంజీరా నదిలో కొట్టుకుపోయింది. వీరే.

**సంగారెడ్డి జిల్లా/ నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**

మెదక్ జిల్లా ఏడుపాయలలోని చెక్ డ్యామ్ వద్ద మంజీరా నది ప్రవాహంలో శనివారం కొట్టుకుపోయిన ఇద్దరు హైదరాబాద్ కూకట్పల్లికి చెందిన యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా కాపాడిన విషయం తెలిసిందే. పోలీసులు మాట్లాడుతూ.. తాడు సహాయంతో నీటిలోకి దిగి వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చామన్నారు. జిల్లా ఎస్పీ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెప్పారని, తమ సూచనలను అందరూ పాటించాలని సూచించారు.



# దేశ వైభవమే ఆర్.ఎస్.ఎస్.లక్ష్యం

**– (100ఏళ్లు పూర్తి చేసుకుని శతాబ్ది ఉత్సవాలకు చేరుకున్న సంఘ్)**

**నమస్తే ఇందూర్ కరీంనగర్ అక్టోబర్ 05**

ఆర్.ఎస్.ఎస్.... ఈ మూడక్షరాలు వినని వారు ఉండరేమో!! నేడు దేశములోనూ, విదేశాలలోనూ అందరికి ఒక ఆసక్తికర అంశంగా, స్ఫూర్తికేంద్రంగా ఆర్.ఎస్.ఎస్. మారింది అనటంలో అతిశయోక్తి అక్కర్లేదు. పత్రికల్లో విజయాలుగా,వివాదాలుగా ఆర్.ఎస్.ఎస్. వార్తలు వస్తూనే ఉన్నాయి. మేధావులు,రాజకీయవేత్తలు సంఘ్ గురించి చర్చిస్తూనే ఉన్నారు. ఇటీవల యువత ఎక్కువగా ఆకర్శింపబడుతోంది. వివిధ సాంప్రదాయ మఠాధిపతులు,వివిధ సామాజిక రంగాల ప్రముఖులు సంఘ్ తో అనుబంధం కొనసాగిస్తున్నారు. గతంలో భారతీయ ముస్లిం సమాజం కోరిక మేరకు సంఘ్ అధినేత ఏకంగా ఢిల్లీ లో ఓ మసీదు, ఓ మదర్సా ని సందర్శించి జాతీయవాద శక్తిని ప్రదర్శించటం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. అసలు ఆర్.ఎస్.ఎస్. మతోన్మాద సంస్థగా చిత్రీకరించే శక్తులకి సంఘ్ స్థాపన ఉద్దేశ్యం, సంఘ్ లక్ష్యం స్పష్టంగా తెలియదనే చెప్పవచ్చు.రాబోయే విజయదశమి నాటికి 100 ఏళ్ళు పూర్తయి శతజయంతి ఉత్సవాలకు చేరువవుతున్న ఆర్.ఎస్.ఎస్.ప్రస్థానం సమాజోన్నతి కోరే ప్రతి సంస్థకు ఆదర్శం.

**ఆర్.ఎస్.ఎస్. స్థాపన ఉద్దేశ్యం**

సంఘ్ స్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ పూర్వీకులది తెలంగాణ ప్రాంతమే. వారు ఆనాటి కాంగ్రెస్ లోను, విప్లవ సంస్థల్లోనూ, స్వతంత్ర్యోద్యమంలోను పాల్గొన్నారు. చరిత్ర అధ్యయనంలో డాక్టర్ హెడ్గేవార్ తెలుసుకున్న విషయం ఏమిటంటే 'భారత దేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతా ఆత్మవిస్మృతి ల లోపమే ప్రధాన కారణం'. విదేశీయుల దాడుల్లో ధర్మసంస్కృతుల విఘాతానికి కారణం ఇక్కడి మూల హిందూసమాజ అనైక్యతా ,ఆత్మవిస్మృతి లే అని డాక్టర్జీ నిర్ధారించారు. మనలోని లోపాలను నిర్మూలించి, మన సమాజంలో జీవన విలువలను నింపాలని చెప్పేవారు. సామాజిక స్పృహ, జాతీయ భావన, సంఘటిత దృష్టి, కఠోర పరిశ్రమ, నిస్వార్థం, తోటివారి పట్ల ప్రేమ కలిగి ఉండటంబీ ఈర్ష్య, ద్వేషం లేకుండటం వంటి గుణాల నిర్మాణం వలనే మన దేశం సుఖంగా, వైభవంగా జీవించ గలుగుతుంది అనేది వారి స్పష్టమైన అవగాహన. ఇలాంటి గుణాలు కల వ్యక్తుల నిర్మాణం కోసమే ఆర్.ఎస్.ఎస్.1925 విజయదశమి నాడు నాగ్ పూర్ మెహితే వాడ లో ప్రారంభం అయింది.

'హిందూ సమాజం ఐక్యమైతే ఏం చేయగలదు ? అని ఎవరైనా ప్రశ్నిస్తే, 'సమాజం ఐక్యమైతే చేయలేనిది ఏముంటుంది ? ఏదైనా చేయగలదు' అని ఆత్మ విశ్వాసంతో చెప్పుండేవారు. అంతే కాకుండా ఆర్.ఎస్.ఎస్. ఏ మతానికి వ్యతిరేఖం కాదని, హిందూ సంస్కరణ అవసరం అని ఆయన భావించాడు. హిందుత్వాన్ని అర్ధం చేసుకోని వారు సంఘాన్ని అర్థం చేసుకోలేరు.

**జాతిని సంఘటితం చేసే కార్యం**

దేశ విభజనకుట్రను దేశభక్తి గల నాయకులు గమనించలేక పోతున్న తరుణంలో డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ ఆత్మ విశ్వాసంతో, దూరదృష్టితో ఆర్.ఎస్.ఎస్. అనే దారిదీపంతో మన జాతి ఆత్మను మేల్కొలిపి, జాతిని సంఘటిత (ఐక్యత) పరిచే శాశ్వత కార్యాన్ని ముందుంచారు. 1925 లో ప్రారంభించబడిన ఆర్.ఎస్.ఎస్ జాతి ఐక్యతే లక్ష్యంగా నేటికీ ముందుకు సాగుతోంది. రాజకీయాలకు అతీతంగా ఆర్.ఎస్.ఎస్. హిందూ సమాజ సంఘటన కార్యానికి శ్రీకారం చుట్టింది. ప్రతి రోజు ఒక గంట "శాఖ"కార్యం ద్వారా సమాజహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలలనుంచి కావాలని ఆర్.ఎస్.ఎస్ లక్ష్యం. తద్వారా దేశమంతట దేశహితం గురించే ఆలోచించే వ్యవస్థ నిర్మాణమై అదే ఈ దేశానికి శ్రీరామరక్ష కావాలి. ఈరోజున దేశమంతటా హిందుత్వఆలోచనలు సాకార రూపంలో మనకు కనబడుతున్నాయి. ధృడమైన జాతీయ భావాల నిర్మాణం కారణంగా నేడు ఏళ్ల తరబడి ఉండిపోయిన కాశ్మీర్ సమస్య, రామ జన్మభూమి మందిర నిర్మాణ సమస్య, తీవ్రవాద సమస్యలు, దేశ వ్యతిరేఖ కార్యకలాపాలు .... ఇలా ఎన్నింటికో పరిష్కారం చూపబడింది.

**ఆర్.ఎస్.ఎస్. లక్ష్యం**

దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచంలో అగ్రగామి దేశంగా చూడటమే ఆర్.ఎస్.ఎస్.లక్ష్యం. దీనినే ప్రతిరోజు"పరమ్ వైభవన్ నేతు మేతత్ స్వరాష్ట్రమ్(సంస్కృతం లో రాష్ట్రము అంటే జాతి) అంటూ స్వయంసేవకులు శాఖల్లో జరిగే ప్రార్థన లో గుర్తు చేసుకుంటారు. హిందూరాష్ట్ర పరమవైభవాన్ని సాధించటం సంఘలక్ష్యం. ప్రతి మనిషి కూడు,గూడు,గుడ్డ,విద్య,ఆరోగ్యం , సంస్కారం కలిగి ఉండటం పరమ వైభవ స్థితి. ఈ క్రమంలో వ్యక్తిని వికసింపజేసే దిశలో సంఘం ఆలోచిస్తుంది. వ్యక్తులు స్వావలంబనతో పై వన్నీ సంపాదించుకోగలుగుతారు. అయితే వీటన్నింటికి ఆలంబన "ధర్మం".




ధర్మ అనుష్టాన వ్యక్తి నిర్మాణం, ధర్మాధారిత సమాజ నిర్మాణం సంఘ లక్ష్యం.

**హిందుత్వమే సంఘ్**

హిందూ ఆలోచన విధానం విశాలమైనది. హిందుత్వం సమన్వయ మార్గం. హిందూత్వంలో విద్వేషం లేదు. హిందుత్వం మత వాచకం కాదు. హిందూ

# దళితవాడ అభివృద్ధికి ఎప్పుడూ తోడుగా ఉంటాం అంటున్న ఆ గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు

**నమస్తే ఇందూర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంబేద్కర్ నగర్ (దొంతికుంట) గ్రామ అభివృద్ధిలో భాగంగా సమావేశం జరుపుకున్నారూ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దొంతి కుంట ఊరికి సంబంధించిన సమస్యలని పరిష్కరించడానికి మనం ఏంచేయాలి ఏంచేస్తే బాగుంటుంది అన్న విషయాలు చర్చించటం జరిగింది అందులో ముఖ్య ఉద్దేశం.పిల్లలకి సంబంధిచిన సమస్యలు వారి విద్య విధానము మెరుగు పరచటానికి మేము మా వంతు ప్రయత్నం గా దళితవాడ ఊరిలో ఉన్న కమ్యూనిటీ హాల్ ని ఒక మంచి ట్యూషన్ సెంటర్ గా చేయాలని నిర్ణయించుకున్నాం అక్కడ పిల్లలకి కావలిసిన సౌకర్యాలు కల్పించడం వారిని చదువుల్లో ప్రోత్సహించడం మరియు వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం మరియు జాబ్ నోటిఫికేషన్స్ కి వాటికి సంబంధించిన వివరాలు వాటికి సంబంధించిన ప్రిపరేషన్ కి కూడా మేము సహాయం చేయాలని, ఆర్ధికంగా వెనుకబడిన పిల్లలకు ప్రభుత్వ జాబులు మేము ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో బాణాల వెంకటేష్, విప్పర్తి సత్యనారాయణ, బుడిపిటి రాము, తొర్లపాటి రామకృష్ణ, నీలం నారాయణ, బూసి బూసి రాము నంబూరి రాము ముళ్ళగిరి విజయ్,ముళ్ళగిరి శివ, చేతుకూరి శివ పాల్గొన్నారు.

# తెలుగునాడు మెడికల్ స్టూడెంట్స్ మరియు NRM హాస్పిటల్ నందిగామ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మధుమేహ (షుగర్) వైద్య శిబిరం

**నమస్తే ఇందూర్ న్యూస్ నందిగామ**



ది.05.10.2025.న ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం లింగాలపాడు గ్రామం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం (బీపీ షుగర్ ఆర్తో ఈసీజీ )మొదలగు వైద్య సేవలు ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి మరియు మందులు కూడా ఉచితముగా పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమం నీ ప్రారంభించిన బీస్ప రాష్ట్ర కార్యదర్శి బచ్చలకూర పుష్ప రాజు టీనంసు స్టేట్ ప్రెసిడెంట్ మార్కపూడి రామారావు NRM హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.హరికృష్ణ కలిసి ప్రారంభించారు మరియు నందిగామ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పి.రాము పి.గోపి యం.జీవన్ ఎస్ కార్తీక్ పి ప్రభాస్ మరియు తదితర నాయకులు మార్కపూడి చంద్రరావు బీస్స అధ్యక్షులు పత్తిపాటి సూర్యం మ్ సంగయ్య మ్ రోశయ్య పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు ఈ వైద్యశిబిరం నందు 152 మందికి ఉచితముగా వైద్య సేవలు అందించడం జరిగినది

# దేవుని కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్

**నమస్తే ఇందూర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5**

సుజాతనగర్ అక్టోబర్ 5 ( ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామం లోమనవార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జక్కుల ఫాల్గుణ ఇంట్లో దేవుని కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్, మన ప్రగతి స్టాఫ్ రిపోర్టర్ కత్తి బాలకృష్ణ



పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులు కుటుంబ స్థాయిలో దేవుని కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకం. ఫాల్గుణ వార్తల ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజానికి సేవ చేస్తున్నారు. అలాంటి జర్నలిస్టులు ఇలాంటివి చేయడం మనందరికీ గర్వకారణం అని అన్నారు.ప్రెస్ క్లబ్ అనేది కేవలం వృత్తి వేదిక మాత్రమే కాదు, మనందరికీ ఒక కుటుంబం. ప్రతి సభ్యుడి ఆనందంలో, బాధలో మనమంతా భాగస్వాములమే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు, స్నేహితులు, బంధువులు పాల్గొని దేవుని ఆశీస్సులు అందుకున్నారు.

# చౌటకూర్లో కుండపోత వర్షం

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు, కాలనీల్లోకి వరద నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. పత్తి పంట రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం

# నగరాభివృద్ధికి అంకి-తమైన ప్రజానాయకుడు

# మాజీ మేయర్ వై. సునీల్ రావు

**– ప్రజాసేవే ప్రాణం సునీల్ రావు జీవన ప్రయాణం**

**నమస్తే ఇందూర్ కరీంనగర్ అక్టోబర్ 05**

ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన, నిబద్ధతతో సేవలందించిన ప్రజానాయకుడు వై. యాదగిరి సునీల్ రావు. నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం అనే ద్వంద లక్ష్యాలతో తన రాజకీయ జీవితాన్ని సాగించిన ఈ నాయకుడు, మేయర్గా ఉన్న సమయంలో కరీంనగర్ నగరానికి కొత్త రూపు తీసుకువచ్చారు.

**మేయర్గా నగర రూపురేఖలు మార్చిన నాయకుడు**

బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన దృష్టి నగర అభివృద్ధిపైనే నిలిచింది. రోడ్ల విస్తరణ, డ్రెయినేజ్ వ్యవస్థ బలోపేతం, పారిశుధ్య సదుపాయాల మెరుగుదల, మంచినీటి సరఫరా వంటి పలు మౌలిక వసతుల పనులను వేగవంతం చేశారు.

పాదచారుల మార్గాలు, స్ట్రీట్ లైటింగ్, చెత్త సేకరణ వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా నగరానికి శుభ్రత, సౌందర్యం తెచ్చారు. "హరిత కరీంనగర్" కార్యక్రమాన్ని ముందుండి నడిపి నగరాన్ని పచ్చగా మార్చే పునాదులు వేశారు.

**ప్రజలకు చేరువైన నాయకత్వం**

సునీల్ రావు రాజకీయాలు అంటే అధికారమో పదవో కాదు ప్రజల విశ్వాసం. సమస్యల కోసం వచ్చిన ప్రతి ఒక్కరినీ ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం అధికారులను సంప్రదించడం ఆయన అలవాటు.

ఇటీవల భగత్నగర్, రామగుండం రోడ్ ప్రాంతాల్లో మంచినీటి సమస్యను స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకోవడం ఆయన ప్రజాసేవా దృక్పథానికి నిదర్శనం.

**అభివృద్ధి పట్ల అంకితభావం**

మేయర్గా ఉన్న కాలంలో నగరానికి వచ్చిన ఫండ్లను పారదర్శకంగా వినియోగించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ అమలులో ఆయన కీలక పాత్ర పోషించారు. రోడ్ల పక్కన ఫుట్పాత్లు, సౌర దీపాలు, డిజిటల్ సిగ్నల్స్, డ్రెయినేజ్ లైన్ల విస్తరణ వంటి పలు ప్రాజెక్టులు ఆయన కాలంలోనే వేగం పుంజుకున్నాయి.

**ప్రజా సేవలో నిరంతర కృషి**

పదవి ముగిసినా ఆయన వెనుదిరగలేదు. చిన్న సమస్యల నుండి పెద్ద సమస్యల వరకు పట్టించుకునే ఆయన ధోరణి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచింది. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ, బీజేపీ తరఫున ప్రజా సేవ కొనసాగిస్తున్నారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజాసేవ అనే మూడు మూల సూత్రాల ఆధారంగా తన రాజకీయ జీవితం సాగిస్తున్న ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**ప్రజల నమ్మకం పొందిన నిజమైన నాయకుడు**

ప్రజలతో మమేకమైన తీరుతో, అభివృద్ధి పట్ల అంకితభావంతో వై. యాదగిరి సునీల్ రావు కరీంనగర్ నగరంలో విశేష గుర్తింపు పొందారు.

పదవి లేకున్నా ప్రజల మధ్య కొనసాగుతున్న ఆయన సేవా దృక్పథం, నగర ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతోంది.

ప్రజాసేవే ప్రాణం సునీల్ రావు జీవన



# భాజపా పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

**న్యాల్కల్ అక్టోబర్ 05(నమస్తే ఇందూరు)**



న్యాల్ కల్ మండలంలోని రాజోళ, గణేష్ పూర్, మరియం పూర్, ఇబ్రహీంపూర్ గ్రామాలకు చెందిన భాజపా పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఉదయం మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కే.మాణిక్ రావు సమక్షంలో భాజపా పార్టీ నేతలు పాండు రంగారావుపాటిల్,బసవరాజ్ పాటిల్, మల్లప్ప,జరప్ప,శివకుమార్,భీమన్న, రాజు, తదితరులు భాజపా పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు మాజీ మేయర్ సునీల్ రావు.

**నమస్తే ఇందూర్ కరీంనగర్, అక్టోబర్ 5**



నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సరఫరా నిరంతరంగా కొనసాగించాలన్నారు మాజీ మేయర్, బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు. నగరంలోని 33వ డివిజన్ భగత్ నగర్ పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా తలెత్తిన మంచినీటి సమస్యను ఆయన స్వయంగా సందర్శించి, సమస్యను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చడంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి ఇంటికీ సమృద్ధిగా తాగునీరు చేరేలా చర్యలు తీసుకోవాలని సునీల్ రావు స్పష్టం చేశారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలోనాటు కోడికి పెరిగిన డిమాండ్.

**నమస్తే ఇందూర్/ అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నాటు కోడికి డిమాండ్ అధికంగా పెరిగింది. దసరా పండుగ నుంచి ఒక్కో నాటు కోడి రూ.800 నుంచి రూ.1,500 వరకు విక్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది నాటుకోడి పెంపకాలపై శ్రద్ధ చూపుతున్నారు. కొన్ని మహిళా సంఘాలు స్వయం ఉపాధి పథకం కింద నాటు కోళ్ల పెంపకం ప్రోత్సహించడంతో గ్రామీణ ప్రాంతాల్లో నాటు కోళ్ల పెంపకాలు మరింత పెరిగాయి. నాటు కోడి తింటే మంచిందని పలువురు అంటున్నారు.

# బాబు క్యాంపులో మహా అన్నదానం

**అన్ని దానాలలో కన్నా.... అన్నదానం మిన్న**
**బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ కూసన వీరభద్రం దంపతులు**

**నమస్తే ఇందూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 5**



చుంచుపల్లి ,మండల పరిధిలోని బాబు క్యాంప్ నందు దేవి శరన్నవరాత్రుల ముగింపు వేడుక సందర్భంగా మండవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం దంపతులు పాల్గొని వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని , అన్ని దానాలలో కన్న అన్నదానం మిన్న అని ఆయన అంటూ , కనకదుర్గమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండాలని అయన ఆకాంక్షించారు . అనంతరం ఆయన భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు .ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు , స్థానిక మహిళలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామంలో 9 అడుగుల కొండచిలువ కలకలం, అటవీశాఖ అధికారుల అప్రమత్తత

**నమస్తే ఇందూర్ల్ హుస్నాబాద్ నియోజకవర్గం అక్టోబర్ 5**



గ్రామంలో 9 అడుగుల కొండచిలువ కలకలం, అటవీశాఖ అధికారుల అప్రమత్తత హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో ఊరంకి లక్ష్మి ఇంటి వద్ద ఆదివారం 9 అడుగుల కొండచిలువను గ్రామస్తులు గుర్తించారు. వెంటనే ఎల్కతుర్తి పోలీసులకు సమాచారం అందించడంతో, పాములు పట్టే శ్రీధర్ అనే యువకుడి సహాయంతో దానిని పట్టుకున్నారు. వర్షాకాలంలో పాముల సంచారం ఎక్కువగా ఉంటుందని, రైతులు వ్యవసాయ బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ రమేష్, ఎస్సై ప్రవీణ్, కానిస్టేబుల్ రాజు, గణేష్ తెలియజేశారు

# ఉద్యోగరీత్యా పదవీవిరమణ సహజమే

**- టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**
**- మూసి డిప్యూటీ కలెక్టర్ శివ కుమార్.**

**నమస్తే ఇందూర్/ అక్టోబర్ 5. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమేనని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, మూసి డిప్యూటీ కలెక్టర్ శివకుమార్ లు అన్నారు ఆదివారం సంగారెడ్డి పట్టణం క్లాసిక్ ఫంక్షన్ హాల్లో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ గోవింద్ రావ్ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు విధి నిర్వహణలో అంకితభావంతో పని చెసి జిల్లా లో వయోజన విద్యాశాఖలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దమే లక్ష్యంగా పని చేసి అందరి మన్ననలు పొంది నేడు పదవి విరమణ పొందుతున్న గోవింద్ రావ్ శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతో గడపాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ చందర్ నాయక్, డిసిసిబి మాజీ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్, సంగారెడ్డి తాసిల్దార్ జయరాం, విశ్రాంత గిరిజన అభివృద్ధి అధికారి చంద్ర కాంత్, దేవిదాస్, గోపాల్ ,హరిసింగ్,సాయిలు, జయరాం సాయిలు మెదక్ డిటిఎఫ్ ఎక్సైజ్ సిఐ గోపాల్,హౌసింగ్ డి.ఈ, రామావత్ ప్రభు,శంకర్,కిషన్,జగదీష్, నర్సింగ్ బలరాం, తులసిరామ్, సాయిలు, ఖుబ్య, గోపాల్ రిటైర్డ్ ఏటిఓ, పాండురంగం, ప్రకాష్ గణేష్ రావు, మోహన్ లాల్,రఘు పాండు,హరిసింగ్, రాములు నాయక్, కిషన్,దన్ సింగ్, శ్రీనివాస్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్



జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, పూర్సత్, రవీందర్, రణిజ్య, కిరణ్,ప్రవీణ్,వినీత్,అశ్విని అశోక్, సౌమ్య అచ్యుత్ రావు లు పాల్గొన్నారు

# బహుజనుల ఐక్యతతో అధిక సీట్లు గెలిద్దాం .

**నమస్తే ఇందూరు సిద్దిపేట జిల్లాహుస్నాబాద్ నియోజికవర్గం అక్టోబర్ 5**

బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్.. సిద్దిపేట జిల్లాలో రేపు జరగబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బహుజనులను చైతన్యపరిచి ఎక్కువ సీట్లు గెలిచేందుకు ప్రయత్నం చేద్దామని జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న 26 జెడ్పిటిసి లను కనీసం మొత్తం సీట్లుగెలిచే విధంగా ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు వెళు తున్నామని ఈరోజు హుస్నాబాద్ పట్టణ B S P పార్టీ ఆఫీసులో జరిగిన కార్యక్రమం లో తెలపడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ మాత్రమే బీసీలకు పూర్తి సహకారంగా పనిచేస్తుంది. మిగతా పార్టీలు బీసీల పట్ల చిత్తశుద్ధితో లేకపోవడం చాలా బాధాకరం. బీసీల జీవితాలతోని ఈరోజు బీసీ బిల్లు అంటూ రోజుకో మాట మాట్లాడుతూ బీసీలను మభ్యపెడుతున్నారు ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలు, బీసీ సామాజిక వర్గం గమనిస్తున్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణ పేదల హక్కుల కొరకు ఒక బీఎస్పీ పార్టీ మాత్రమే పనిచేస్తుందని జిల్లా ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా



తెలియజేయడం జరిగింది. వచ్చే ఎన్నికలలో బీఎస్పీ పార్టీని ఆదరించి అధిక సీట్లలో గెలిపించవలసిందిగా ఈ సందర్భంగా కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేష్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అధ్యక్షులు వెలుపుల రాజు, పార్టీ నాయకులు బోయని బాబు, మారేపల్లి సుధాకర్, హనుమంతు, రాంబాబు, భూసమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ లో డీబీఎస్ క్లినిక్ ప్రారంభం

**నమస్తే ఇందూర్: హనుమకొండ,**

పార్కిన్సన్ వ్యాధి (వనుకుడు వ్యాధి) ప్రపంచంలో అత్యంత సాధారణ న్యూరో జనరేటివ్ వ్యాధి. భారతదేశంలో ప్రతి లక్ష జనాభాలో సుమారు 42 నుంచి 60 శాతం ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు బీపీ, షుగర్లా జీవితాంతం కొనసాగుతాయి. ప్రారంభంలో మూడు%-%నాలుగు సంవత్సరాల పాటు మందులు కొంత ఫలితం ఇస్తాయి, కానీ తరువాత మందుల ప్రభావం తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో యు.ఎస్.ఎఫ్.డీ.ఏ. ఆమోదం పొందిన డీబీఎస్ (డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్) చికిత్స సమర్థవంతంగా ఉపయోగపడుతుంది.



డీబీఎస్ 30 సంవత్సరాలుగా ప్రపంచంలో ఉపయోగించబడుతూ రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో అద్భుత ఫలితాలు చూపుతోంది. డీబీఎస్ ప్రక్రియలో మెదడులో నిర్దిష్ట భాగంలో ఎలక్ట్రోడ్లను అమర్చి వాటిని ఛాతీలోని చిన్న పరికరానికి కనెక్ట్ చేస్తారు. హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్లో పార్కిన్సన్ వ్యాధి మరియు చలన రుగ్మతల విభాగం, డైరెక్టర్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ రూపం పార్గహిన్, సీనియర్ క్లినికల్ డైరెక్టర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ రాజేష్ అలుగోలు మరియు రిజిస్టర్ డాక్టర్ వి.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ నేతృత్వంలోని టీమ్ ఈ చికిత్సను అందిస్తుంది. డీబీఎస్ ద్వారా పార్కిన్సన్ రోగుల లక్షణాలు మాత్రమే తగ్గించబడకుండా, స్వతంత్ర జీవనం, గౌరవం, జీవన ప్రమాణాలు కూడా మెరుగుపరుస్తారు. యశోద హాస్పిటల్ గత 30 సంవత్సరాలుగా ప్రపంచ స్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్గా అత్యాధునిక సాంకేతికతను వినియోగించి, సంక్లిష్ట చికిత్సలను అందిస్తోంది. హైదరాబాదులోని 20 లక్షల చదరపు అడుగుల విస్తరణలో 4 పడకల సామర్థ్యంతో, సరసమైన ఖర్చుతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సహా సాయి వెంకట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరమున కై లంబాడీల మహా సమ్మేళనం

**నమస్తే ఇందూర్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 05**

లంబాడీల ఆత్మగౌరమున కై లంబాడీల మహా సమ్మేళనం చలో హుస్నాబాద్ వాల్ పోస్టర్లను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన నాయకులు ఆవిష్కరించారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన కొంతమంది నాయకుల విధానానికి వ్యతిరేకంగా హుస్నాబాద్ తిరుమల గార్డెన్ లో లంబాడీల మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు గిరిజన ఉద్యోగస్తులు, గిరిజన సంఘాల నేతలు తెలిపారు. రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి గిరిజన తండా నుండి పెద్ద ఎత్తున గిరిజనులు సభకు హాజరుకావాలని కోరారు. సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్ వేసిన నాయకులు బేషరతుగా తమ పిటీషన్ ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే అంశంపై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలన్నారు. ఈ నెల 8వ తేదీ శు క్రవారం హుస్నాబాద్ లోని ఏనె అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తిరుమల గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ర్యాలీ, సభలో గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని జాతి ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగలు బానోతు కిసన్ నాయక్, లావుడ్య బిక్షపతి, లావుడ్య రవి, గుగులోతు శంకర్ నాయక్, గుగులోతు హరియా నాయక్, గిరిజన సంఘ నాయకులు భూక్య శ్రీనివాస్ నాయక్, గుగులోతు భీమ సాయబ్, భూక్య సరోజన, గూగులోతు రాజు నాయక్ ,మాలోత్





రామచందర్ నాయక్, గుగులోతు శివరాజ్ నాయక్, భూక్య వీరన్న నాయక్ ,ధరావత్ తిరుపతి నాయక్, లకవత్ వెంకటేష్ నాయక్, మూడవ వసంత్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్ , లావుడ్య కైలు నాయక్, లావుడ్య భీఖ్య నాయక్, మాలోత్ సత్యం నాయక్ ,గూగుల్ రవి నాయక్, బానోతు భాస్కర్ నాయక్, గుగులోతు లక్పతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు గోవిందా గోవిందా....

**నమస్తే ఇందూర్ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలం అక్టోబర్ 5**

అక్కన్నపేట మండలంలోఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను బూచి చూపెడుతూ జాప్యం చేస్తూ అమలుగాని రిజర్వేషన్లను ఆశ చూపి బీసీల నెత్తిన శఠగోపం పెట్టి హైకోర్టు సుప్రీంకోర్టులో కేసులు పెట్టిస్తూ ఆశావహులను తెలంగాణ ప్రజలను వంచిస్తూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం గా ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎన్నికలు జరిగే అవకాశం లేదు ఎందుకంటే హైకోర్టులో మరియు సుప్రీంకోర్టులో ప్రజావాజ్యాలు కేసులు వేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది తోటి కేసులు వేయించి తెలంగాణ ప్రజలను నయవంచన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు లేకుండా కుట్రబుద్ధితోటి కుతంత్రాల తోటి ఆడుతున్న నాటకం ప్రజలంతా గమనించండి ఈ కుట్ర కుతంత్రాల కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీల రిజర్వేషన్ చట్టబద్ధత చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన అక్కన్నపేట మండల BRS పార్టీ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు గారు



# రామకృష్ణ కాలనీలో ఘనంగా ఆర్ఎస్ఎస్ పథ సంచాలన్....

**- ఆర్ఎస్ఎస్ వందేళ్లుగా దేశ, సమాజసేవ ,జాతిని సంఘటితం చేసే కార్యం కోసం పనిచేస్తుంది. .**

**- ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జి...**

**నమస్తే ఇందూర్ కరీంనగర్ అక్టోబర్ 05**

డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ ఆత్మ విశ్వాసంతో, దూరదృష్టితో ఆర్.ఎస్.ఎస్. అనే దారిదీపంతో మన జాతి ఆత్మను మేల్కొలిపి, జాతిని సంఘటిత (ఐక్యత) పరిచే శాశ్వత కార్యాన్ని ముందు ఉంచారని, 1925 లో ప్రారంభించబడిన ఆర్.ఎస్.ఎస్ జాతి ఐక్యతే లక్ష్యంగా, సమాజ, దేశ సేవ కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తూ ముందు కొనసాగుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ జి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున తిమ్మాపూర్ ఖండ ఆధ్వర్యంలో రామకృష్ణ కాలనీ ఏరియాలో పథ సంచాలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య వక్తక హాజరైన భానుచందర్ జి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఆర్.ఎస్.ఎస్. హిందూ సమాజ సంఘటన కార్యానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి రోజు ఒక గంట "శాఖ"కార్యం ద్వారా సమాజహితం గురించి ఆలోచించే వ్యక్తులు దేశం నలుమూలలనుంచి తయారు కావాలని సంకల్పంతో ఆర్.ఎస్.ఎస్ ఇన్నేళ్లుగా పనిచేస్తుందన్నారు. . దేశమంతట దేశహితం గురించే ఆలోచించే వ్యక్తులతో వ్యవస్థ నిర్మాణమైతే అదే ఈ దేశానికి శ్రీరామరక్ష అవుతుందని, అలాంటి పనే ఆర్ఎస్ఎస్ చేసిందన్నారు. ఆర్ఎస్ఎస్ ధృడమైన జాతీయ భావాల నిర్మాణం కారణంగా నేడు ఏళ్ల తరబడి ఉండిపోయిన కాశ్మీర్ సమస్య, రామ జన్మభూమి మందిర నిర్మాణ సమస్య, తీవ్రవాద సమస్యలు, దేశ వ్యతిరేఖ కార్యకలాపాలు .... ఇలా ఎన్నింటికో పరిష్కారం చూపబడిందన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచంలో అగ్రగామి దేశంగా చూడటమే ఆర్.ఎస్.ఎస్.లక్ష్యన్నారు . దీనినే ప్రతిరోజు"పరమ్ వైభవన్ నేతు మేతత్ స్వరాష్ట్రమ్(సంస్కృతం లో రాష్ట్రము అంటే జాతి) అంటూ స్వయంసేవకులు శాఖల్లో జరిగే ప్రార్ధన లో గుర్తు చేసుకుంటారని తెలిపారు. హిందూరాష్ట్ర పరమవైభవాన్ని



సాధించటం సంఘలక్ష్యమన్నారు. ప్రతి మనిషి కూడు,గూడు,గుడ్డ,విద్య,ఆరోగ్యం , సంస్కారం కలిగి ఉండటం పరమ వైభవ స్థితి అని, ఈ క్రమంలో వ్యక్తిని వికసింపజేసే దిశలో సంఘం నిరంతరం ఆలోచిస్తుందన్నారు. అనంతరం ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ ఆర్మీ మాజీ సైనికులు శ్రీధర్ జి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ను దేశభక్తుల ఆర్మీగా అభివర్ణించారు.. దేశ రక్షణ కోసం సైనికులు పనిచేస్తుంటే, మాతృభూమి సేవ కోసం స్వచ్ఛందంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ను స్థాపించిన డాక్టర్ జి దూరదృష్టి, ఆలోచన విధానాలతో నేడు అతిపెద్ద జాతీయవాదా సంస్థగా ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సద్భావన ప్రముఖ్, కొండేటి బాలరాజ్ జి, జిల్లా కార్యవహా గుత్తికొండ రాజశేఖర్ జి, జిల్లా శరీరక్ ప్రముఖ్ కాముటం వినీత్ జి, జిల్లా సేవా ప్రముక్ సంపత్ జి, తెలంగాణ ప్రాంత సామజిక సమరసత సహా కార్యకరిని పుల్లూరి రామారావు , ఖండ కార్యవహా ఆవుల కుమార్ జి, ఎడ్ల భూమిరెడ్డి , నర్సింగరావు జి , ఖండ కార్యకరిని, ఉపమండల ప్రముఖ్ లు, చిగురుమామిడి, గన్నరువరం, తిమ్మాపూర్ స్వయం సేవక్ లు పాల్గున్నారు

## డిజిపి శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**నమస్తే ఇందూర్ కరీంనగర్, అక్టోబర్ 5**



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీ విజయ్‌కుమార్‌లను ఆదివారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిజిపి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీలకు రాజేందర్ రావు పూలబోకెలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దసరా పండుగ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు డిజిపి శివధర్ రెడ్డితో పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ పోలీస్ శాఖ దేశవ్యాప్తంగా ప్రతిష్ఠను సంపాదించిందని ఆయన ప్రశంసించారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు ఆదర్శప్రాయమని అన్నారు.నిందితులపై వేగంగా చర్యలు తీసుకోవడం, బాధితులకు అండగా నిలవడం వంటి విషయంలో తెలంగాణ పోలీస్ శాఖ దేశానికి ఆదర్శమని. రాబోయే రోజుల్లో కొత్త డిజిపి సారథ్యంలో పోలీసులు మరింత ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు.శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలోఆడబిడ్డకు పెళ్లి చేద్దామంటే.. బంగారం భారమాయే..!


**నమస్తే ఇందూరు/ అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



రోజు రోజుకూ బంగారం ధర ఆకాశాన్ని అంటుతోంది. దీంతో మధ్యతరగతి కుటుంబాల్లో బంగారంపై ఆశలు అడుగంటి పోతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు తమ బిడ్డలకు పెళ్లి చేద్దామంటే బంగారం ధర తులం సుమారు రూ. 1,20,000 పలుకుతుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దీపావళి పెళ్లిళ్ల సీజన్ల వరకు బంగారాన్ని కొనాలి! అనుకున్న వారికి నిరాశే మిగులుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

## రెండు నెలల పసిగుడ్డు ప్రాణం తీసిన ఇద్దరు ఆయాల మధ్య గొడవ

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



అనంతపురంలోని శిశు గృహాలో ఆరు రోజులుగా తమ డ్యూటీల గొడవలో మునిగిపోయి చిన్నారి ఆకలి కేకలు పట్టించుకొని ఇద్దరు ఆయాలు

దీంతో ఆ చిన్నారి అనారోగ్యానికి గురై, ఉలుకు పలుకు లేకపోవడంతో ఆయా ఆ చిన్నారిని అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే ఆ చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించిన వైద్యులు

అయితే ఆ చిన్నారి విరేచనాలతో మృతి చెందినట్లు ఓ కట్టుకథతో ఐసీడీఎస్ పీడీకి ఫైలు పంపిన సెంటర్ మేనేజర్ అయితే చిన్నారిని ఖననం చేసే ముందు.. చేయకముందు ఫొటోలు తీసి ఆ ఫొటోలతోనే డెత్ బి ఫోర్.. డెత్ ఆఫ్టర్ అంటూ అందరిని మాయ చేసిన శిశుగృహ మేనేజర్, నర్సు, సంబంధిత ఆయాలు కానీ డెత్ బిఫోర్ ఫోటోలు.. డెత్ ఆఫ్టర్ ఫొటోలు ఒకేలాగా ఉన్నాయని వైద్యుడు నిర్ధారించడంతో బైటపడ్డ బండారం దీంతో చిన్నారి విరేచనాలతో చనిపోవడం కట్టుకథ అని నిర్ధారించిన వైద్యుడు.

# కాంతమ్మ మృతదేహానికి పలువురు నేతల సంతాపం

**నమస్తే ఇందూర్ నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ శనివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించగా పలువురు నేతలు విషయం తెలుసుకొని హనుమకొండలోని ఎమ్మెల్యే స్వగృహానికి జిల్లా నేతలు ఆదివారం చేరుకొని భౌతికయాన్ని సందర్శించి ఆమె పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి మరియు మాజీ మంత్రి బసవరాజు సారయ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల



రాజయ్య,మాజీ మేయర్ఎర్రబెల్లి స్వర్ణ, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దొంతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సానుభూతి తెలిపారు. కాంతమ్మ మరణంతో ఎమ్మెల్యే దొంతి కుటుంబానికి కలిగిన లోటు పూడ్చలేనిదని వారన్నారు. మరియు నర్సంపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అన్ని మండలాల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి లు జిల్లా కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల కమిటీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ గ్రామ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళ కాంగ్రెస్ బీసీ సెల్ ఎస్సి ఎస్టీ సెల్ మైనార్టీ సెల్ కిసాన్ సెల్ యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాల్లు కాంగ్రెస్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళు లు అర్పించారు. అనంతరం పలువురు నేతలు శవయాత్రలో పాల్గొని పద్మాక్షి గుట్టలోని స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు.

# ఇల్లంతకుంట మండలం బీఆర్ఎస్ కంచుకోట ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**నమస్తే ఇందూర్ హుజురాబాద్ అక్టోబర్ 05**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలం బీఆర్ఎస్‌కు ఎప్పటినుంచీ కంచుకోటగా ఉందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కూడా ఇల్లంతకుంట మండలం క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.హుజురాబాద్ అభివృద్ధికి వందల కోట్లు వెచ్చించింది ముమ్మాటికీ కేసీఆరే అని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రైతును రాజుగా నిలబెట్టే కృషి కేసీఆర్‌దేనని అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రాత్రింబగళ్లు కృషి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ అభివృద్ధి ఆగిపోయిందని,ఇప్పటివరకు ఒక తట్టెడు మన్ను కూడా పోయలేదని విమర్శించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదని, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, రైతుబంధు రైతు బీమా పథకాల్లోనూ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో




బీఆర్ఎస్ జెండా ఎగరబోతుందని చెప్పారు. ఈనెల 9 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ప్రతి గ్రామంలో ఒకే అభ్యర్థిని సమన్వయంతో నిలబెట్టి విజయాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కొంరెల్లి, మాజీ ఎంఎంపీ పావని వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, సీనియర్ నాయకులు చొక్కా రంజిత్ గణపతి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌటకూర్ జెడ్పీటీసీ బీజేపీ అభ్యర్థిగా చంటి దేవిక పేరు ఖరారు

**నమస్తే ఇందూర్/ అక్టోబర్ 5. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**

జెడ్పిటిసి ఉప ఎన్నికల బరిలో భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రణాళికలు రచిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం జోగిపేటలో జరిగిన బీజేపీ అలయ్ బలయ్ కార్యక్రమంలో బీజేపీ చౌటకూర్ అభ్యర్థిని అదిష్ఠానం ఫైనల్ చేసింది. సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చౌటకూర్ జెడ్పిటిసి అభ్యర్థిగా కుమారి చంటి దేవిక ప్రభును ప్రకటించింది. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలను సాధించాలంటే స్థానిక సంస్థల్లో పాగా వేయడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించాలని చూస్తున్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు స్థానిక ఎన్నికలు తొలి మెట్టుగా భావించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,




సంగప్ప, బసవరాజ్ పటేల్, జగదీశ్వర్ పటేల్, రాజేశ్వరరావు దేశ్ పాండే, న్యాయవాది చంటి ప్రభు, సార రాజ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ముకుందం, నాగులపల్లి అంజా గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ చారి, ప్రభు రెడ్డి, సుధాకర్ గౌడ్, జోగినాథ్, సాయి కృష్ణ, ప్రభు గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్ మండల్ మరియు మొగుడంపల్లి మండల కాంగ్రెస్ నెతలతో, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినా. ఏ చంద్రశేఖర్. మాజీ మంత్రి

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**



మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా.ఎ.ఏ.చంద్రశేఖర్ మొగుడంపల్లి:మండల కేంద్రంలోని ఆజాన ఫంక్షన్ హాల్ లో లిమాజీ మంత్రి డా??ఏ.చంద్రశేఖర్ గారి TGIDC మాజీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్. డాక్టర్ ఉజ్వల్ రెడ్డి. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, రానున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ,జడ్పీటీసీ, ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆశావాహుల పేర్లను మండల కాంగ్రెస్ కమిటీకి అందిస్తే వారు మాజీ మంత్రి డా??.చంద్రశేఖర్ గారి ద్వారా జిల్లా పార్టీ అధిష్టానానికి పంపడం జరుగుతుంది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైతే సుదీర్ఘకాలంగా పార్టీ నమ్ముకొని కష్టకాలంలో పార్టీని విడాకుండా,పార్టీయే ప్రాణంగా నమ్ముకొని ఉన్నారో వారికే మాత్రమే టికెట్లు కేటాయించి,అన్ని స్థానాలను గెలుచుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలను సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో , మండల అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్ అహ్మద్ గారు,మాజీ ఎంపీటీసీ అశోక్ గారు, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# అశ్వరావుపేట లో హెచ్.పీ గ్యాస్ బండలు తీవ్ర కరువు

**- బుక్ చేసి మూడు రోజులైనా కనికరించని డీలర్స్**

**నమస్తే ఇందూర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




గత మూడు రోజులుగా వంట అవసరాల కోసం తీవ్రఇబ్బందులు పడుతున్న ప్రజలు హెచ్ పి గ్యాస్ బండల కోసం డీలర్ దగ్గర క్యూలో నిలబడిన కనికరించని డీలర్స్ సరఫరాల లోప డీలర్స్ దగ్గర ఉందా ఎక్కడుంది మధ్యతరగతి కుటుంబాలకు ఎక్స్ట్రా బండలు ఉండవు వచ్చిన హెచ్పి బండలు ఏమైపోయాయి ఎక్స్ట్రా బండలు లేక మధ్యతరగతి కుటుంబాలు ఒకటే బండమీద ఆధారపడే జీవితాలు చాలా ఉన్నాయి అయినా వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి కూడా వస్తుంది సరఫరాదారులు ట్రాన్స్పోర్ట్ సమస్యనే కారణమని చెబుతున్నారు సిలిండర్ లభ్యత తగ్గటమే కారణమని డీలర్ చెబుతున్నారు వంటల కోసం మరల కట్టెల పొయ్యి బొగ్గు పొయ్యిలు వాడే పరిస్థితి వచ్చింది. స్థానిక ప్రజలు అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు దీనికి కారణం డీలర్సు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకొని సొమ్ము చేసుకునే విధంగా ఉందని కొందరు అభిప్రాయం హెచ్ పి గ్యాస్ వద్దు మిగతా గ్యాస్ కంపెనీలు ఇంకా ఉత్తమమని గుసగుసలు వినపడుతున్నాయి

# COLDRIF సిరప్ ని బ్యాన్ చేసిన తెలంగాణ ప్రభుత్వం




**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5 కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్**

రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ సిరప్ తాగిన పిల్లలు చనిపోవడంతో నిర్ణయం తీసుకున్న డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తమిళనాడు లోని SRESA ఫార్మా కంపెనీ తయారు చేసిన ఈ సిరప్ తాగడం వల్ల రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు దీంతో ఈ సిరప్ ను తెలంగాణలో నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్.

# తేజ న్యూస్ టీవీ రిపోర్టర్ సూర్య తేజ కుమారుడు ఆదిత్య కృష్ణకు గంగమ్మ గుడిలో కేశఖండన




**నమస్తే ఇందూర్ న్యూస్నందిగామ**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామం లో నివాసముంటున్న రిపోర్టర్ సూర్య తేజ కుమారుడు చిరంజీవి ఆదిత్య కృష్ణ కేశఖండన కార్యక్రమం ఆదివారం తెనాలి దగ్గర తాడిపోయిన వారి పాలెం గ్రామంలో గంగమ్మ తల్లి గుడిలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నందిగామ మీడియా మిత్రులు హాజరై షాబాన్ పాషా లక్ష్యం పేపర్ రమాదేవి చట్టం పేపర్ గాడిపర్తి సీతారాం వనిత టీవీ రాజు జూమ్ ఇన్ జర్నలిస్ట్ పేపర్ తలమాల అబిలాష్ 7 టీవీ ప్రవీణ్ ప్రజా దళం పేపర్ చిరంజీవి ఆదిత్య కృష్ణను దీవించారు

# నేటి నుంచి ఇంటర్ కాలేజీలు ప్రారంభం.

**నమస్తే ఇందూర్ / అక్టోబర్ 5. కే యాదయ్య స్టాఫ్ రిపోర్టర్.**



జిల్లాలో గత నెల 28 నుంచి నేటి వరకు దసరా సెలవులు ఇవ్వడంతో అవి పూర్తి కావడంతో రేపటి నుంచి అన్ని ఇంటర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్ తెలిపారు. డీఐఈఓ మాట్లాడుతూ.. కళాశాలలో పరిసరాలను పరిశుభ్రం చేసిన తర్వాతనే విద్యార్థులను తరగతి గదులలో కూర్చోబెట్టాలని కళాశాలల ప్రిన్సిపల్లకు ఆదేశించారు.

# అణచివేత ఎక్కువైతే తిరుగుబాటు తీవ్రం అవుతుంది

**- గట్ల శ్రీనివాస్ జర్నలిస్ట్**
**- హక్కుల కోసం పోరాటంలో అణచివేత**



సమాజంలో హక్కుల కోసం పోరాటం చేసే ప్రజలపై ప్రభుత్వ అణచివేత ఎక్కువైతే ం తిరుగుబాటు తీవ్రమవుతుందని చరిత్ర చెబుతోంది. పాలకుల దౌర్జన్యాలు, కుట్రలు, పరస్పర కుటుంబసంబంధాలు, స్థానిక బాహుబలుల ప్రభావం వంటి అంశాలు ప్రజల ఆశలను దెబ్బతీయడమే కాక, ప్రజాస్వామ్య వ్యవస్థపై అనేక ప్రశ్నలు రేపుతున్నాయి. నిజాం-నవాబుల కాలంలో తెలంగాణలో స్థాపిత ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఉస్మానియా ఆసుపత్రి, హైకోర్టు, ఉస్మాన్ సాగర్ వంటి సంస్కృతిక, విద్యా, వైద్య సదుపాయాలు ఇప్పటికీ ప్రజల వారసత్వాన్ని సూచిస్తున్నాయి. కానీ స్వరాజ్య పరిణామం తర్వాత ప్రజల మౌలిక అవసరాల పరిపాలనలో పాలకుల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వయం ఉపాధి అవకాశాలు, స్థిర రాష్ట్రీయ సేవల లోపం ఉచిత పథకాల వినియోగంలో అన్యాయాలు రాజకీయ వ్యక్తుల లాభసాటి దిశలో వనరుల వినియోగం ప్రజల్లో ఆక్రోశం పెరిగినది, ప్రభుత్వ పాలనపై నమ్మకాన్ని తగ్గించింది. బీసీ వర్గాల హక్కులు, రాజకీయ చైతన్యం ప్రజాస్వామ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల రాజకీయ భాగస్వామ్యాన్ని "సెల్"లుగా పరిమితం చేయడం, వారికి స్వతంత్ర రాజకీయ అవకాశాలు అందించడం ఆ పార్టీలు తరచుగా చేయలేదని చరిత్ర చెప్పుతుంది. బీసీ వర్గాల విషయంలో 42% రిజర్వేషన్ వంటి హామీలు ఉన్నప్పటికీ, వాటి అమలు చట్టబద్ధమా అని ప్రజల్లో సందేహం ఉంది. పదేపదే వాగ్దానాలు, అమలులో నిరాశ ప్రజలను చైతన్యంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని సృష్టిస్తున్నాయి.

**ప్రతికారం మార్గాలు:**

1. బీసీ నాయకులు స్థానిక రాజకీయాల్లో మాత్రమే కాక, స్వతంత్ర రాజకీయ నేతలుగా నిలబడాలి.
2. సమస్యలు, అన్యాయాలు సోషల్ మీడియాలో వాస్తవ ఆధారాలతో విస్తృతంగా ప్రచారం చేయాలి.
3. గత పోరాట పాఠాలను గుర్తుంచుకొని, శాంతియుతంగా కానీ నిర్ణాయక తీరుతో ఉద్యమాలు చేపట్టాలి.

మీడియా బాధ్యత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్థంభం

మీడియా అన్ని వర్గాలకి సమాన సమాచార హక్కు పంచే సమయంలో నిర్వాహక బాధ్యత చేపట్టాలి. ప్రస్తుత పరిస్థితిలో కొన్ని మీడియా సంస్థలు ఉద్దేశపూర్వక తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాయి. దీని ప్రభావం బీసీ నేతల క్రెడిబిలిటీని దెబ్బతీయడం, బీసీ ఓటర్లలో నమ్మకం తగ్గించడం.

**ముగింపు:**

బీసీలు స్వయంగా తమ కథనాలను సమగ్రంగా, సత్యసంధంగా ప్రచారం చేయాలి.

తెలంగాణ ఎన్నిక గణాంకాలు

ప్రాంతాలవారీ సంక్షిప్త గణాంకాలు (ప్రభుత్వ ప్రకటించిన ప్రకారం) గ్రామీణ జిల్లాలు: 31 మండలాలు: 565 జడ్పీటిసి స్థానాలు: 565 ఎంపీటీసీ స్థానాలు: 5,749 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు: 31,300 గ్రామపంచాయతీలు: 12,733 వార్డుల సంఖ్య: 1,12,288 మొత్తం ఓటర్లు: 1,67,31,168 (పురుషులు: 81,65,894బీ మహిళలు: 85,36,770)

**ముఖ్య సూచన:**

150 కోట్లు ఖర్చు పెట్టి చేసిన కుల జనగణన ఫలితాలు ఇంకా ప్రభుత్వం బయటకు ఇవ్వలేదు. ఇది ప్రజల్లో అనిశ్చితి కలిగిస్తుంది. చివరి సూచనలు ం మార్పు కోసం ఎంపిక గత పోరాట పాఠాలను మర్చిపోవద్దు. బీసీలు, మేధావి వర్గాలు, సామాజిక నేతలు ఒక్కటై చైతన్యాన్ని పెంపొందించాలి. స్థానిక స్థాయిలో స్వ-సాగరాన్ని ఖరారు చేసి, రాజకీయ హక్కుల కోసం నిర్ణాయక కార్యాచరణలో నిమగ్నమవ్వాలి. మోసం జరిగితే పక్కన పెట్టకుండా, శాంతియుతంగా కానీ ప్రబలంగా తిరిగి లేవాలి. ఓటు వేసే ముందు: హామీలను, అమలును, గత రికార్డులను పరిశీలించండి. హక్కుల కోసం నిలబడటం కష్టమైన పని, కానీ అది లేకపోతే ప్రజాస్వామ్యం పరిపూర్ణం అవ్వదు.

# బీసీల ఐక్యతతోనే రిజర్వేషన్లు సాధ్యం: ఎంపీ రవిచంద్ర

**నమస్తే ఇందూర్: హైదరాబాద్,**




బీసీ కులాల వారందరం ఐకమత్యంతో పోరాటం చేస్తేనే న్యాయమైన హక్కులు, రాజ్యాధికారంలో సముచితమైన వాటా దక్కుతాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని అశోకా హెటల్‌లో ఆదివారం జరిగిన బీసీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, కాంగ్రెస్ సీనియర్ నేతలు వీ.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ల పెంపు పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపర్చినప్పుడే సాధ్యం. అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు" అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేని వాటేనని, ఇప్పుడు వారు "పులి మీద స్వారీ" చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. "మేం మునుపటి బీసీలం కాదని, ఇప్పుడు తెలివైనవాళ్లమయ్యాం. కేంద్రంలోనే పోరాటం చేయకపోతే రిజర్వేషన్లు సాధ్యం కావు" అని అన్నారు. తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలంగాణ అసెంబ్లీలోనే బీసీలు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి తీర్మానం పంపించారని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు పొందాలంటే "ఇందిరా పార్క్‌లో కాదు, ఢిల్లీలో పోరాటం చేయాలి" అని పిలుపునిచ్చారు. "రాహూల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌కి 100 మందికి పైగా ఎంపీలు ఉన్నారు. ఆయన ముందడుగు వేస్తే, పార్లమెంటులో బీసీ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది" అని రవిచంద్ర తెలిపారు. దేశవ్యాప్తంగా బీసీలలో చైతన్యం పెరుగుతోందని, అందరం ఐక్యంగా కదిలి కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం చివర్లో నాయకులంతా "వర్ధిల్లాలి బీసీల ఐక్యత! పోరాడుదాం మన హక్కుల కోసం! జై బీసీ!" అంటూ నినాదాలిచ్చారు.

# మొగుడంపల్లి మండల కాంగ్రెస్ నెతలతో, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినా

**- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా ఏ.చంద్రశేఖర్.**

**నమస్తే ఇందూర్/ అక్టోబర్5. అనిల్ రిపోర్టర్**



మొగుడంపల్లి:మండల కేంద్రంలోని ఆజాన ఫంక్షన్ హాల్ లో మాజీ మంత్రి డా ఏ.చంద్రశేఖర్ గారి అధ్యక్షతన మండల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, రానున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ,జడ్పీటీసీ, ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆశావాహుల పేర్లను మండల కాంగ్రెస్ కమిటీకి అందిస్తే వారు మాజీ మంత్రి డా??.చంద్రశేఖర్ గారి ద్వారా జిల్లా పార్టీ అధిష్టానానికి పంపడం జరుగుతుంది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైతే సుదీర్ఘకాలంగా పార్టీ నమ్ముకొని కష్టకాలంలో పార్టీని విడాకుండా,పార్టీయే ప్రాణంగా నమ్ముకొని ఉన్నారో వారికే మాత్రమే టికెట్లు కేటాయించి,అన్ని స్థానాలను గెలుచుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలను సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ మండల అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్ అహ్మద్ గారు,మాజీ ఎంపీటీసీ అశోక్కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# వరుస దొంగతనాలపై కూటమి నేతల అసహనం



**నమస్తే ఇందూర్**

మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలపై కూటమి నేతల అసహనం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న వరుస దొంగతనాలపై పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా మండల ప్రధాన కేంద్రంలో గ్రామలైన రాజుపేట గ్రామం, సుందరయ్య నగర్ ములకలపల్లి హెడ్ క్వార్టర్ ఎస్బిఐ లో జరిగిన దొంగతనాలు ప్రజలను విస్మయానికి గురిచేసాయి. మండలంలో వరస దొంగతనానికి పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలి. మండల వ్యాప్తంగా నిఘ పెట్టాలి, ప్రధాన కూడళ్ళు, జనావాసాలు,వ్యాపార సముదాయాల్లో ప్రజల సహకారంతో పోలీసు వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

## మంత్రి వాకిటి శ్రీహరి కి విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ కిరణ్..

నమస్తే ఇందూర్



దసరా పండుగ సందర్భంగా, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , తమ టీం సభ్యులతో కలిసి, తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, చేపల పెంపకం, క్రీడలు, యువజన సేవల శాఖామంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మంత్రిని శాలువాతో సత్కరించి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రగతి, సామాజిక సంక్షేమం, ప్రజల అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని ఇద్దరు వైపులా ఉద్దేశ్యాన్ని వ్యక్తం చేశారు.

## అమ్మవారు నిమజ్జనం మహోత్సవ కార్యక్రమానికి

- హాజరైన కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా



నమస్తే ఇందూర్

కె పి హెచ్ బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో శివదళ్ యువసేన వారు దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారు శరనావరాత్రులు పూర్తి చేసుకొని నిమజ్జనం మహోత్సవ కార్యక్రమానీకి పూజా చేసి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లోని ప్రజలందరికీ అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, విశ్వనాథ్,ఏ వి కె కృష్ణ,వినయ్ ,శివ, అనిల్, బాలు. తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్..

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు...





నమస్తే ఇందూర్

రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తల్లి లక్ష్మి మృతి చెందగా ఆదివారం మనోహరాబాద్ లో నిర్వహించిన దశదిన కర్మ లో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు పాల్గొని మహిపాల్ రెడ్డి కి సంఘీభావం తెలిపారు.వారితో పాటు ఉమ్మడి తూప్రాన్ పాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ,మాజీ సర్పంచ్ లు నత్తి మల్లేష్, ఎంపీటీసీ లు నాయకులు వెంకట్ రెడ్డి,చంద్రశేఖర్,వెంకట్ గౌడ్, జావీద్, దర్మేందర్, రాహుల్ రెడ్డి,ఆనంద్,రేణుకుమార్, తదితరులు పాల్గొన్నారు..

# ఆదివాసి మహిళపై అత్యాచారానికి ప్రయత్నం

నమస్తే ఇందూర్

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీలోని సోయంగంగుల గూడెంలో ఈనెల 03వ తారీకు శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి ఆదివాసి మహిళపై అర్ధరాత్రి ఒంటరిగా ఉన్న సమయం చూసి అత్యాచారానికి ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ కేటీపీఎస్ ఉద్యోగిపై 04 వ తారీఖు శనివారం రోజున బాధితురాలుతో పాటు ఆ గ్రామ మహిళలందరూ కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయితీ సోయం గంగుల గూడెంలో గ్రామస్తులు నిద్రిస్తున్న సమయంలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి అర్ధరాత్రి 12 గంటల సమయంలో TS 28 H 6893 నెంబర్ గల స్కూటీ వేసుకుని వచ్చి ఒక మహిళ ఇంట్లో దూరి అత్యాచారం చేయబోయాడు. ఇంతలో ఆ మహిళ కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల ఇండ్లలోని వారు ఇర్పా తులసమ్మ, మొండి లక్ష్మి,తానం లక్ష్మి కీసరి సునీత కొంతమంది మగవారు అక్కడికి చేరుకున్నారు. అందరూ చుట్టు ముట్టంతోనే TS 28 H 6893 నెంబర్ గల స్కూటీను అక్కడే వదిలేసి పారిపోయాడని బాధితురాలు,చుట్టు ప్రక్కల వారు తెలిపారు.



# సాయి సంజీవ్ నగర్ నూతన కమిటీకి ఎన్నిక

- ఐదవ సారి అధ్యక్షుడు గా ఎన్. విజయ్

నమస్తే ఇందూర్

నాగారం మున్సిపల్ పరిధి సాయి సంజీవ్ నగర్ కాలనీలోని నూతన కమిటీ ఎన్నికలను కాలనీ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తన మిత్రుడు ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్. విజయ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ వార్డ్ మెంబర్ చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ హాజరై ఆనందం వ్యక్తం చేశారు.అలాగే ప్రధాన




కార్యదర్శిగా కె. ధనుంజయ, ట్రెజరర్ లక్ష్మీ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పి. రమేష్, కె. రవిచంద్ర, ఆర్గనైజింగ్ సభ్యులుగా చందన్ కుమార్, పి. హరి, బి.అజయ్, ప్రశాంత్ రెడ్డి,జాయింట్ ట్రెజరర్ గా కిషోర్ బాబు, చందన్,జాయింట్ కార్యదర్శులు గా వి.తిరుమల్లేశ్, శివ ప్రసాద్,సాంస్కృతిక కార్యదర్శులుగా బి. రఘు, పి. కార్తిక్, స్పోర్ట్స్ పర్సన్ గా కె. సత్యదేవ్,విమెన్స్ విం?గ్ విభాగంలో సభ్యులుగా మౌనిక, సీమా కుమారి, దివ్య తేజశ్వి, స్వర్ణ రెడ్డి,సలహాదారులుగా బి.శ్రీనివాస్ రావు, జి.నారాయణ, బి.సుధాకర్,గౌరవ అతిథి శ్యామ్ తివారిగా ఎన్నిక కావడం పట్ల ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హరిబాబు, అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు రాహుల్ రెడ్డి పాల్గొని నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానిస్తూ, అభినందించడం జరిగింది.

## శ్రీరామ్ నగర్ లో ఘనంగా దుర్గామాత నిమజ్జనం వేడుకలు..



నమస్తే ఇందూర్

కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ, బ్లాక్ లో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా దుర్గా అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలు జరుపుతున్నామని ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని, మహిళ సంఘాలు ఒకే కుటుంబ సభ్యులు లాగా కలిసిమెలిసి ఉంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని. దుర్గా మాత నిమజ్జనం సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.ఈ లాంటి ధార్మిక కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని . ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాయాసింగ్, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, చంద్రకళ , దేవిక, వరాలు, భాగ్య, కుమారి, మునావతి, పద్మ కాలనీ వారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీ చే పార్క్ క్లినిక్స్ ప్రారంభోత్సం పాల్గొన్న ప్రముఖులు..

నమస్తే ఇందూర్



ఆదివారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్ క్లినిక్స్ ను పి ఏ సి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ల తో కలిసి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమం లో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, మాజీ కాన్సిలర్ లు రవీందర్ రావు, మోహన్ గౌడ్ లు, నాయకులు రామ్మోహన్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి, మిరియాల రాఘవ రావు, మంత్రి ప్రగడ సత్య నారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పార్క్ క్లినిక్స్ నిర్వాహకులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## రోడ్లు, డ్రైనేజ్ సమస్యలపై స్పందించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి



నమస్తే ఇందూర్

నాగారం మున్సిపల్ పరిధి మల్లికార్జున నగర్ కాలనీ,రాజ్ శుక్ నగర్ కాలనీ వాసుల పిలుపుమేరకు ఆదివారం నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హాజరై కాలనీలలో సందర్శించి రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు గురించి కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ ల సమస్యలపై స్పందించి వాటి అభివృద్ధికి సంపూర్ణ సహకారాలు అందిస్తూ వాటి సమస్యలకు పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే. దాసు,వేణుగోపాలరావు, సంజయ్,బిక్షపతి, తిరుపతయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజలకు వరం

- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

నమస్తే ఇందూర్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆపన్నహస్తం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దానికి సహకరిస్తున్న మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కి కృతజ్ఞత కల్గి ఉండాలని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేశవరం గ్రామానికి చెందిన కాసుల మల్లేష్ కి రూ. 27,500 /- ఇరవై ఏడు వేల ఐదు వందలు, ఉప్పెన కృష్ణవేణి కి రూ. 60,000/- వేల రూపాయల చెక్కుని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏదైనా జబ్బు చేసిన నిరుపేదలు ఆసుపత్రుల్లో వైద్య చికిత్స చేసుకున్న తర్వాత అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, మైనార్టీ నాయకులు యూసుఫ్, ఇతర కాంగ్రెస్ నాయకులు,



Printed and Published by Chettaboina Swamy on behalf of Nethra manpower, and Printed at Thrinethra printar Publishers, Kondapoor Village, Rajampet Mandal, Kamareddy District-503110 Telangana Editor: Chettaboina Swamy, Phone: 9440023590, RINI TGTEL/25/A1412